## మనిషికి మరపు సహజం... కానీ...! : పవన్ కల్యాణ్

అమరావతి : అమరజీవి పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ దినం సందర్భంగా విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కూడా పాల్గొన్నారు. పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాల వేసిన పవన్ కల్యాణ్ ఆ మహనీయుడికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పొట్టి శ్రీరాములు ఒక జాతికి, ఒక కులానికి నాయకుడు కాదని... ఆయన ఆంధ్ర జాతికి నాయకుడు అని కీర్తించారు. పొట్టి శ్రీరాములు విగ్రహానికి నివాళులు అర్పించాలంటే ఆర్య వైశ్య సమాజానికి వెళ్లే అవసరం లేకుండానే ఆయనను గౌరవించుకునేలా ఉండాలని పేర్కొన్నారు. అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సభలో ఆయనకు చేతులెత్తి నమస్కరిస్తున్నానని తెలిపారు. "మనిషికి మరపు సహజం. మనకు అన్నం పెట్టినవారిని, మనకు తోడుగా నిలిచిన వారిని, మనకు అండగా నిలబడిన వారిని మర్చిపోతారు... కానీ అలాంటి వారిని గుర్తుపెట్టుకోవడం చాలా అవసరం. మనం ఎక్కడ్నించి వచ్చాం అనేది మర్చిపోకూడదు. రాష్ట్ర విభజన జరిగిన తర్వాత పొట్టి శ్రీరాములు చేసిన త్యాగం విలువ ఏంటో అర్థమైంది. పొట్టి శ్రీరాములు 56 రోజుల పాటు కఠోర ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి ఆంధ్ర రాష్ట్రం సాకారమయ్యేలా చేశారు. కానీ పొట్టి శ్రీరాములు ఆత్మ బలిదానం తర్వాత ఆయన భౌతికకాయాన్ని మోయడానికి నలుగురు కూడా లేని పరిస్థితి బాధాకరం. ఘంటసాల వంటి మహానుభావులు కొంతమంది ఆ రోజు ముందుకొచ్చారు. ఆయన త్యాగ ఫలితమే ఆంధ్ర రాష్ట్రం. పొట్టి శ్రీరాములు చేసిన త్యాగం ప్రతి తరానికి గుర్తుండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు మాకు క్యాబినెట్ సమావేశంలో చెప్పారు. ఆ మహనీయుడి వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని సూచించిన చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను" అంటూ పవన్ పేర్కొన్నారు.

## భారత్‌లో తగ్గిన మలేరియా మరణాలు..
## డబ్ల్యూహెచ్‌వో సంచలన రిపోర్టు విడుదల

మొదటి పేజి తరువాయి

మలేరియా కేసులను తగ్గించడంలో, మరణాల రేటును తగ్గించడంలో భారతదేశం విజయవంతమైంది. భారతదేశంలో మలేరియా కేసులు 2017 సంవత్సరంలో 6.4 మిలియన్లుగా ఉన్నాయని, 2023లో 2 మిలియన్లకు తగ్గాయి. మలేరియా కేసుల్లో దాదాపు 70 శాతం తగ్గినట్లు, మలేరియా మరణాలు కూడా 69 శాతం తగ్గినట్లు WHO తెలిపింది. మలేరియాకు సంబంధించి ఈ నివేదిక ప్రతి సంవత్సరం విడుదలవుతుంది. అనేక దేశాల డేటా ఇందులో చేర్చబడుతుంది. భారతదేశంలో మలేరియా సంభవించే రేటు ఇతర దేశాల కంటే ఎక్కువగా ఉంది. గ్లోబల్ మలేరియా ప్రోగ్రామ్ డైరెక్టర్ డా.డానియల్ మాదండి మాట్లాడుతూ.. మలేరియా కేసులను తగ్గించడంలో భారతదేశం అద్భుతమైన కృషి చేసిందన్నారు. భారత్‌తో పాటు రువాండా, లైబీరియా వంటి దేశాల్లో కూడా భారీ తగ్గుదల కనిపించదన్నారు. ICMRలోని ఇండియన్ మెడికల్ ఎడ్యుకేషన్ రీసెర్చ్ వ్యాలీకి చెందిన వ్యాధి నిర్మూలన విభాగం అధిపతి డాక్టర్ రజనీ కాంత్ శ్రీవాస్తవ పలు ఆసక్తికరమైన విషయాలు తెలియజేశాడు. ఆర్టెమిసినిన్ , దీర్ఘకాలం పనిచేసే క్రిమిసంహారక ఔషధాల కలయిక వల్ల భారతదేశంలో ఈ వ్యాధిని నియంత్రించడం సాధ్యమైందని చెప్పారు. దోమల వల్ల మలేరియా వస్తుంది. ఈ ఇన్ఫెక్షన్ ఆడ అనాఫిలిస్ ద్వారా వ్యాపిస్తుంది. ఈ ఇన్ఫెక్షన్ సోకిన దోమ ఒక వ్యక్తిని కుట్టినప్పుడు, అతనికి మలేరియా వస్తుంది. మలేరియా కాటు వల్ల శరీరంలో నొప్పి, జ్వరం వంటి సమస్యలు వస్తాయి. కొన్ని సందర్భాల్లో ఇది తీవ్రంగా కూడా మారుతుంది. గత కొన్ని సంవత్సరాలుగా భారతదేశంలో మలేరియా కేసులు నిరంతరం పెరుగుతున్నాయి. ఇప్పుడు ఈ విషయంపై ప్రపంచ మలేరియా నివేదికను WHO వెల్లడించింది.

## ఢిల్లీ ఎన్నికల కోసం ఆప్ తుది జాబితా..
## న్యూఢిల్లీ నుంచి అరవింద్ కేజ్రీవాల్ పోటీ

మొదటి పేజి తరువాయి

అతిషి పోటీ చేయనున్నారు. గ్రేటర్ కైలాష్ నుంచి మంత్రి సౌరభ్ భరద్వాజ్, బాబర్‌పూర్ నుంచి గోపాల్ రాయ్ బరిలోకి దిగుతున్నారు. శకుర్ బస్తీ నుంచి సత్యేంద్ర కుమార్ జైన్, రాజిందర్ నగర్ నుంచి దుర్గేష్ పాఠక్ పోటీ చేయనున్నారు. కాగా, తుది జాబితా ప్రకటనతో ఢిల్లీ అసెంబ్లీలోని మొత్తం 70 స్థానాలకు అభ్యర్థులను ఆప్ ఖరారు చేసింది. తమ పార్టీ పూర్తి విశ్వాసంతో, సన్నాహాలతో ఈ ఎన్నికల్లో పోటీ చేస్తుందని అరవింద్ కేజ్రీవాల్ అన్నారు. 'బీజేపీ కనిపించదు. సీఎం ఫేస్ వ్యక్తి, బృందం, ప్రణాళిక, ఢిల్లీపై దృష్టి వారికి లేదు. వారికి ఒకే ఒక్క నినాదం ఉంది. 'కేజ్రీవాల్‌ను తొలగించండి'. ఈ ఐదేళ్లలో ఏమి చేశారో వారిని అడగండి. 'కేజ్రీవాల్‌ను మేం దుర్భాషలాడాం' అని చెబుతారు' అని విమర్శించారు.మరోవైపు ఢిల్లీ మద్యం పాలసీ కేసులో అరెస్టై బెయిల్‌పై విడుదలైన అరవింద్ కేజ్రీవాల్ సీఎం పదవికి రాజీనామా చేశారు. 2025 ఫిబ్రవరిలో జరుగనున్న ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో 'ప్రజాకోర్టు' తీర్పు తర్వాత మాత్రమే తిరిగి ఆ పదవి చేపడతానని అన్నారు. అలాగే కాంగ్రెస్‌తో ముందస్తు ఎన్నికల పొత్తుకు అవకాశం లేదని తేల్చిచెప్పారు. సొంత బలంతోనే తమ పార్టీ ఎన్నికల్లో పోటీ చేస్తుందని స్పష్టం చేశారు.

## పార్లమెంట్ ను తవ్వినా
## ఏదో ఒకటి దొరుకుతుంది.. అసదుద్దీన్ ఓవైసీ

హైదరాబాద్ : దేశవ్యాప్తంగా మసీదులపై దాడులు జరుగుతున్నాయని, సర్వేల పేరుతో తవ్వకాలు జరుపుతున్నారని మజ్లిస్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ లోక్ సభలో ఆవేదన వ్యక్తం చేశారు. వక్ఫ్ బోర్డ్ ఆస్తులను లాగేసుకోవడానికి ప్రయత్నిస్తోందంటూ కేంద్ర ప్రభుత్వంపై సంచలన ఆరోపణలు చేశారు. ప్రస్తుతం పార్లమెంట్ ఉన్న చోట దాదాపు 500 ఏళ్ల క్రితం మసీదు ఉండేదని ఆరోపిస్తే తవ్వకాలు జరిపిస్తారా అని నిలదీశారు. ఇక్కడ తవ్వకాలు జరిపితే ఏదో ఒకటి (మసీదు ఆనవాళ్లు) బయటపడుతుందని, అంతమాత్రాన పార్లమెంట్ ముస్లింల సొంతం చేస్తారా అని ప్రశ్నించారు. ఈమేరకు శనివారం నాడు లోక్ సభలో అసదుద్దీన్ ఓవైసీ ప్రసంగించారు. దాదాపు 9 నిమిషాల పాటు సాగిన ప్రసంగంలో దేశంలో మైనారిటీల హక్కుల కోసం పలు ప్రశ్నలు సంధించారు. 75 ఏళ్ల క్రితం బాబా సాహెబ్ అంబేద్కర్ చెప్పినట్లుగానే ఇప్పటికీ జరుగుతోందని, దేశంలో మైనారిటీల పరిస్థితిలో మార్పు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మైనారిటీలతో అధికారాన్ని పంచుకోవడాన్ని ఎవరూ ఇష్టపడడం లేదని ఆరోపించారు. రాజ్యాంగం ప్రసాదించిన వ్యక్తిగత హక్కులు కూడా మైనారిటీలకు దక్కడంలేదని, ముస్లిం యువతులు విద్యాలయాల్లో హిజాబ్ ధరించకుండా అడ్డుకుంటున్నారని అసదుద్దీన్ ఓవైసీ విమర్శించారు.

## సర్వేలో అధికారులను
## పరుగులు పెట్టిస్తున్న రేవంత్ సర్కార్!

మొదటి పేజి తరువాయి



ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు గుర్తింపు కోసం సర్వే కొనద సాగుతుంది.

ఇందిరమ్మ ఇళ్ళ లబ్ధిదారుల కోసం సర్వే

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను గుర్తించేందుకు తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న సర్వే కోసం ఒక ప్రత్యేకమైన మొబైల్ యాప్ ను రూపొందించిన విషయం తెలిసిందే. ఈ యాప్ ద్వారా అన్ని జిల్లాలలో సర్వే కొనసాగుతుంది. ఇప్పటికే ప్రజాపాలనలో స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి అధికారులు వారి ఇళ్ల వద్దకు వెళ్లి సర్వే నిర్వహిస్తున్నారు. సర్వేకు ఒకరోజు ముందే దరఖాస్తుదారులకు సమాచారం ఇచ్చి ఆ తరువాత సర్వే కొనసాగిస్తున్నారు.

జిల్లాలలో అధికారులు ఉరుకులు పరుగులు

ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి వివరాలను సేకరిస్తున్నారు. ప్రతి గ్రామంలోనూ, వార్డులోనూ ఒకరోజు ముందే సమాచారాన్ని ఇచ్చి అధికారులు ఆపై సర్వేను కొనసాగిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలోను యుద్ధ ప్రాతిపదికన ఇందిరమ్మ ఇళ్ళ లబ్ధిదారుల కోసం సర్వే కొనసాగుతుంది. అయితే ఈ నెలాఖరులోగా ఈ సర్వేను పూర్తి చేయాలని సర్కార్ డెడ్లైన్ విధించడంతో క్షేత్రస్థాయిలో అధికారులను జిల్లా కలెక్టర్లు పరుగులు పెట్టిస్తున్నారు.

ఒక్కొక్క సర్వేయర్ కనీసం 20 దరఖాస్తుల సర్వే

రాష్ట్రవ్యాప్తంగా 80, 54,554 దరఖాస్తుదారుల ఇళ్లకు వెళ్లి యాప్ లో వివరాలను నమోదు చేస్తున్నారు. ప్రతి 500 దరఖాస్తులకు ఒక సర్వేయర్ ని ఏర్పాటు చేసిన అధికారులు ఒక్కొక్క సర్వేయర్ కనీసం 20 దరఖాస్తులను సర్వే చేయాలని లక్ష్యంగా పెట్టారు. ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా క్షేత్రస్థాయిలో అధికారులు పనిచేస్తున్నారు. దరఖాస్తుదారుల ఇళ్లకు వెళ్లిన తర్వాత అన్ని ధ్రువపత్రాలను పరిశీలించి ఆయా వివరాలను యాప్ లో నమోదు చేస్తున్నారు.

సర్వే చేసి లబ్ధిదారుల డేటా యాప్ లో

ప్రస్తుతం మొదటి విడతలో స్థలం ఉండి నిరుపేదలైన వారికి ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయనుంది. ఇక సర్వే చేస్తున్న అధికారులు దరఖాస్తుదారుని ఫోటోతో పాటు వారు ఇల్లు కట్టుకోవడానికి సిద్ధం చేసుకున్న ఖాళీ స్థలాన్ని, అలాగే వారు ప్రస్తుతం ఉంటున్న ఇంటి చిత్రాలను కూడా తీసుకొని యాప్ లో అప్లోడ్ చేస్తున్నారు. మొత్తంగా ఈ నెలాఖరుకు ప్రభుత్వం సర్వేను పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకోగా, అధికారులు మాత్రం అన్ని జిల్లాలలోను యుద్ధ ప్రాతిపదికన సర్వే కొనసాగిస్తున్నారు.

# 2025పై చంద్రబాబు 'ముద్ర' ఖాయం!

మొదటి పేజి తరువాయి



ఈ ఆరు మాసాల్లో చేయాల్సిన పనులు చేసినా.. అసలు అభివృద్ధికార్యక్రమాలు ఇంకా పట్టాలెక్కలేదు. ముఖ్యమైన అమరావతి, పోలవరం, ఇతర ప్రాజెక్టులు సహా.. సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించిన సూపర్ సిక్స్ కూడా.. వచ్చే జనవరి నుంచి పుంజుకోనున్నాయి. ఇప్పటికే ప్రకటించిన మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం.. జనవరి నుంచి ప్రారంభం కానుందని తెలుస్తోంది. అదేవిధంగా మార్చి నుంచి రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ, సహా మహిళలకు సంబంధించిన ఇతర పథకాలను కూడా ప్రారంభించనున్నట్టు తెలుస్తోంది. అదేసమయంలో పోలవరం పనులు కూడా వచ్చే ఏడాది నుంచి పట్టాలెక్కనున్నాయి. అమరావతి రాజ ధాని పనులు కూడా పరుగులు పెట్టనున్నాయి. దీనికి సంబంధించి తాజాగా నాబార్డు రూ.12 వేల కోట్లు ఇచ్చేందుకు రెడీ అయింది. ఈ నిధుల్లో 25 శాతం నిధులను జనవరిలో కేటాయించనున్నారు. సో.. మొత్తానికి చంద్రబాబు కలల ప్రాజెక్టుల్లో కీలకమైనవి అన్నీ కూడా.. జనవరి నుంచి ప్రారంభం అవుతున్నాయి. దీనిని బట్టి వచ్చే ఏడాది.. 2025లో చంద్రబాబు తరహా పాలన ఏపీలో ప్రారంభం అవుతుందనడంలో సందేహం లేదు. ఇక, రాజకీయంగా కూడా.. అనేక మార్పులు జరగనున్నాయి. రాజ్యసభలో టీడీపీ కోల్పోయిన ప్రాభవం కూడా.. వచ్చేఏడాదే దక్కనుంది. తాజాగా రాజ్యసభ సభ్యులుగా టీడీపీకి ఇద్దరు ఎంపికయ్యారు. అదేవిధం గా మంత్రివర్గంలోనూ నాగబాబుకు ప్రాధాన్యం ఇస్తున్నారు. ఇక, విజన్-2047 అమలు ప్రక్రియ కూడా.. జనవరి నుంచే మొదలు కానుంది. ఈ క్రమంలో 2025పై చంద్రబాబు ముద్ర ఖచ్చితంగా పడుతుందని తమ్ముళ్లు చెబుతున్నారు. అభివృద్ధి, ఐటీ.. ఈ రెండు చంద్రబాబుకు రెండు కళ్ల వంటివి. ఈ రెండు కూడా వచ్చే 2025లో పుంజుకోనున్నాయి. వీటికి సంబంధించిన గ్రౌండ్ వర్క్‌ను ఇప్పటికే పూర్తి చేశారు. ఈ నేపథ్యంలో వచ్చే సంవత్సరానికి బలమైన పునాదులు పడతాయనే చెప్పాలి. అదేవిధంగా ప్రాంతాల వారీగా కస్టర్లు, ప్రాజెక్టులు వంటివి కూడా.. వచ్చే ఏడాది ప్రారంభం కానున్నాయి. ఇలా ఏ కోణంలో చూసుకున్నా.. వచ్చే ఏడాది కూటమి సర్కారుకు అత్యంత కీలకంతో పాటు.. తమదైన ముద్ర వేసుకునేందుకు అవకాశం కల్పిస్తుండడం గమనార్హం.

## దేశ ఐక్యత మా ప్రాధాన్యత.. అందుకే ఆర్టికల్ 370 రద్దు చేశాం: ప్రధాని మోదీ

మొదటి పేజి తరువాయి



ఈ సందర్భంగా లోక్‌సభలో ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగించారు. దేశంలోని భిన్నత్వంలో ఏకత్వం, ఏకత్వమే రాజ్యాంగ ప్రాతిపదికగా ప్రధాని అభివర్ణించారు. భిన్నత్వం, ఏకత్వం మన అనాదిగా వస్తున్న సంప్రదాయాలు, సంస్కృతిలో భాగమని అన్నారు. మనలో మనం ఐక్యంగా ఉండాలని మన రాజ్యాంగం నేర్పిందని ప్రధాని మోదీ అన్నారు. తన ప్రసంగం ప్రారంభంలో, బాబా సాహెబ్ అంబేద్కర్ ప్రకటనను చదివి, దేశప్రజలకు ఐక్యతా సందేశాన్ని అందించారు. 75 ఏళ్ల రాజ్యాంగం సాధించిన ఈ ఘనత అసాధారణమని ప్రధాని మోదీ అన్నారు. దేశ సమైక్యత నేపథ్యంలో రాజ్యాంగ పరిషత్‌లో భాగమైన ఆ ముగ్గురు మహానుభావుల ప్రకటనను ప్రధాని చదివి వినిపించారు. దీనికి సంబంధించి పురుషోత్తం దాస్ టాండన్, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్, డాక్టర్ భీంరావు అంబేద్కర్‌ల ప్రకటనలను ఆయన చదివి వినిపించారు. రాజ్యాంగ పరిషత్‌లో భీమ్‌రావ్ అంబేద్కర్ అన్నారని %-% ప్రజాస్వామ్యం అంటే ఏమిటో భారతదేశానికి తెలియదని కాదు. భారతదేశంలో అనేక రిపబ్లిక్‌లు ఉండే కాలం. రాజ్యాంగ నిర్మాతలకు దేశ సమైక్యత తొలి ప్రాధాన్యత అని, అందుకే మా ప్రభుత్వం ఆర్టికల్ 370ని తొలగించిందని, తద్వారా దేశంలో ఐక్యత కనిపిస్తోందని ప్రధాని మోదీ అన్నారు. ఆర్టికల్ 370 దేశ సమైక్యతకు గోడగా మారిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. భారతదేశ ఐక్యతను బలోపేతం చేయడానికి నిరంతరం కృషి చేస్తున్నామని ఆయన అన్నారు. ఆర్టికల్ 370 దేశ సమైక్యతకు గోడలా మారింది. అందుకే రద్దు చేశామని, 'దేశ ఐక్యత మా ప్రాధాన్యత' అని ప్రధాని అన్నారు. ఆర్టికల్ 370ను 5 ఆగస్టు 2019న రద్దు చేయడం జరిగింది.ఇది కాకుండా, వన్ నేషన్ వన్ హెల్త్ కార్డ్- ఆయుష్మాన్ సేవా కార్డ్ అమలు చేయబడింది మరియు దేశంలోని సుదూర ప్రాంతాల్లో విద్యుత్ వ్యవస్థను బలోపేతం చేయడానికి వన్ నేషన్, వన్ గ్రిడ్ అమలు చేయడం జరుగుతుందన్నారు. 2014 తర్వాత ప్రజలు సులభంగా ఆహార ధాన్యాలు పొందాలని నిర్ణయించుకున్నారని చెప్పారు. వీలైనంత ఎక్కువ మందికి రేషన్ అందించేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. దీన్ని అందుబాటులోకి తీసుకురావడానికి, వన్ నేషన్-వన్ రేషన్ కార్డ్ ప్రారంభించినట్లు ప్రధాని మోదీ తెలిపారు. ప్రస్తుతం దేశం మొత్తం ఒకే దేశం-ఒకే రేషన్ కార్డు వ్యవస్థ అమలులో ఉంది. ఇంతకు ముందు ఇలాంటి వ్యవస్థ లేదని మోదీ తెలిపారు. రాజ్యాంగాన్ని రూపొందించిన వారే వారసత్వ సంపదను కాపాడుకున్నారన్నారు. రాజ్యాంగ నిర్మాతల భావాలకు అనుగుణంగా జీవించిన వారు అభినందనలకు అర్హులాలని ప్రధాని మోదీ అన్నారు. మన రాజ్యాంగ నిర్మాతలకు భారతదేశపు వేల సంవత్సరాల సాంస్కృతిక వారసత్వం గురించి తెలుసు. అర్థం చేసుకున్నారు. రాజ్యాంగాన్ని రూపొందించే సమయంలో దీనిపై పూర్తి జాగ్రత్తలు తీసుకున్నారు. భారతదేశ చరిత్ర,ప్రజాస్వామ్యం చాలా గొప్పది, అందుకే దీనిని ప్రజాస్వామ్య మాత అని పిలుస్తారని మోదీ అన్నారు.నేటికి రాజ్యాంగం 75 ఏళ్లు పూర్తి చేసుకుంటున్నదని, అయితే మన దేశంలో 25 ఏళ్లు, 50 ఏళ్లు కూడా ముఖ్యమని, అయితే ఏం జరిగిందో గుర్తుంచుకోవాలన్నారు. మన దేశంలో ఎమర్జెన్సీ విధించారు. రాజ్యాంగాన్ని లాక్కున్నారు. రాజ్యాంగ ఏర్పాట్లు రద్దు చేశారు. పౌరుల హక్కులను దోచుకున్నారు. కాంగ్రెస్ నుదుటిపైన ఈ పాపం ఎప్పటికీ చెరిగిపోదని ప్రధాని మోదీ గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో న్యాయవ్యవస్థ రెక్కలు తెగిపోయాయని ప్రధాని మోదీ అన్నారు. ఇందిరాగాంధీ ప్రభుత్వం హయాంలో ముఖంపై రక్తం కారుతోంది, ఆపేవారు లేరు. అందువల్ల, ఇందిరా గాంధీ ఎన్నికను అనైతిక కారణాల వల్ల కోర్టు తిరస్కరించడంతో, ఆమె ఎంపీ పదవిని వదిలివేయవలసి వచ్చిందన్నారు. అప్పుడు ఆమె ఆగ్రహంతో దేశంలో ఎమర్జెన్సీని విధించారని మోదీ గుర్తు చేశారు. నెహ్రూ నుంచి మన్మోహన్ సింగ్ వరకు కాంగ్రెస్ ప్రధానులు రిజర్వేషన్లపై దాడి చేశారని అన్నారు.

## పాలన గాలికొదిలేసి కక్షసాధింపు చర్యలకు దిగితే ఫలితాలు ఇలాగే ఉంటాయి: కేటీఆర్

మొదటి పేజి తరువాయి

పాలన గాలికి వదిలేసి కక్షసాధింపు చర్యలకే అత్యధిక ప్రాధాన్యం ఇస్తుంటే ఫలితాలు ఇలా కాక ఇంకెలా ఉంటాయని విమర్శించారు. "తెలంగాణ పదేళ్ల పాటు కేసీఆర్ పాలనలో అద్భుతంగా పురోగమించింది. కానీ అనుభవరాహిత్యం, అసమర్థత, అవినీతి కలగలసిన రేవంత్ రెడ్డి పాలనలో అన్ని రంగాల్లో రాష్ట్రం తిరోగమనం చెందుతోంది. రాష్ట్ర ఆర్థిక వృద్ధికి రవాణా శాఖ ఆదాయం ఒక ముఖ్యమైన సూచీ. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడి, వారి ఆర్థిక పరిస్థితి బాగుంటే బైకులు, కార్లు, ఇతర భారీ వాహనాల అమ్మకాలు, వాటి రిజిస్ట్రేషన్లు పెరిగి వృద్ధికి సంకేతాలుగా నిలుస్తాయి. కానీ తెలంగాణలో మాత్రం రిజిస్ట్రేషన్లు తగ్గిపోయాయి. ఆదాయం తిరోమగనంలో ఉంది. తెలంగాణ పొరుగునే ఉన్న ఐదు రాష్ట్రాలు 2024లో రవాణా శాఖ ఆదాయంలో 8 నుంచి 32 శాతం వృద్ధిని నమోదు చేశాయి. తెలంగాణ మాత్రం 2023 కంటే తక్కువ వృద్ధిని నమోదు చేసింది. రాష్ట్రంలోని విఫల ప్రభుత్వ పనితీరుకు ఇదే నిదర్శనం" అని కేటీఆర్ విమర్శనాస్త్రాలు సంధించారు. ఈ మేరకు ఓ పత్రికలో వచ్చిన వాహన అమ్మకాలు, రిజిస్ట్రేషన్ల గణాంకాల క్లిప్పింగ్ ను కూడా పంచుకున్నారు.

## ఆడపిల్లలను రక్షించుకోవాల్సిన బాధ్యత మనదే: మంత్రి నిమ్మల రామానాయుడు

మొదటి పేజి తరువాయి

సంఖ్య తగ్గుతోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఒకనాడు ఆడపిల్ల పుడితే మహాలక్ష్మి పుట్టిందని మురిసిపోయేవారని, అయితే నేడు పరిస్థితులు మారాయని ఆయన వ్యాఖ్యానించారు. ఆడపిల్ల అంటే ఒక భారంగా అనుకుంటున్నారని విచారం వ్యక్తం చేశారు. ఈ పరిస్థితిలో మార్పు రావాలని ఆయన ఆకాంక్షించారు. మహిళల రక్షణ కోసం టీడీపీ సారథ్యంలోని కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని ఆయన పేర్కొన్నారు. ప్రతి ఇంట్లో ఆడ బిడ్డలను ప్రోత్సహించాలని ఆయన కోరారు. స్వర్గీయ ఎన్టీఆర్ మహిళలకు ఆస్తి హక్కు కల్పించారని మంత్రి గుర్తుచేశారు. ఇక మహిళలు సొంత కాళ్లపై నిలబడాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేశారని ప్రస్తావించారు. ఆడపిల్లలకు అవకాశాలు ఇస్తే బాగా రాణిస్తారని, జీవితంలో మంచి స్థాయికి ఎదుగుతారని మంత్రి నిమ్మల రామానాయుడు ఆకాంక్షించారు. ఆడపిల్ల ఉంటే ఇంటికి ఎంతో అందమని మంత్రి నిమ్మల అన్నారు. ఆడపిల్ల తల్లికి సాయం, తండ్రికి స్నేహం, అన్నదమ్ముళ్లకు ఆసరా అని వ్యాఖ్యానించారు. పశ్చిమ గోదావరి జిల్లాలోని పాలకొల్లులో 'సేవ్ గర్ల్ చైల్డ్' పేరిట మంత్రి నిమ్మల రామానాయుడు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలను కల్పిస్తున్నారు. 'భ్రూణ హత్యలను నిర్మూలిద్దాం, ఆడపిల్లలను రక్షించుకుందాం' పేరుతో ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఆదివారం ఉదయం ఆయన 2కే రన్‌ను ప్రారంభించారు. ఈ రన్‌లో విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆ తర్వాత నిర్వహించిన బహిరంగ సభలో మంత్రి రామానాయుడు మాట్లాడారు. హోంమంత్రి వంగలపూడి అనిత, జిల్లా కలెక్టర్ నాగరాణి, తదితరులు పాల్గొన్నారు. తాను మొదటిసారి ఎమ్మెల్యేగా గెలిచిన నాటి నుంచి ప్రతి రెండేళ్లకోసారి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నానని పేర్కొన్నారు. మంత్రి అనితను రామానాయుడు ప్రత్యేకంగా సన్మానించారు.

## తెలంగాణ తల్లికాదు.. కాంగ్రెస్ తల్లి.. : కవిత తీర్మానం

మొదటి పేజి తరువాయి

జాగృతి పక్షాన కవిత తీర్మానం చేశారు. దీనిని ఆ పార్టీ నాయకులు ఆమోదించారు. ఈ కార్యక్రమంలో జాగృతి నాయకులు, కార్యకర్తలతో పాటు ఉద్యమ మేధావులు, కవులు , రచయితలు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డికి తెలంగాణ సంస్కృతి సంప్రదాయాల కంటే కాంగ్రెస్ పార్టీ సంస్కృతి సంప్రదాయాలు ఒంట బట్టాయని ఎద్దేవా చేశారు. ఆయనకు తెలంగాణ తల్లి పట్ల ఎలాంటి అభిమానం కానీ, ప్రేమ కానీ లేవన్నారు. అందుకే రాత్రికి రాత్రి విగ్రహాన్ని మార్చేశారని విమర్శించారు. తెలంగాణ సంస్కృతికి, స్నేహ శీలతకు ప్రతీక అయిన బతుకమ్మ గురించి సీఎం పట్టించుకోలేదన్నారు. అందుకే కొత్తగా తీసుకువచ్చిన తెలంగాణ తల్లి విగ్రహంలో బతుకమ్మను తీసేశారని కవిత వ్యాఖ్యానించారు. తెలంగాణ తల్లి వైభవాన్ని చాటేలా కొత్త ఉద్యమానికి ఊపిరి పోస్తున్నట్టు కవిత చెప్పారు. త్వరలోనే రాష్ట్ర మంతా పర్యటించి.. తెలంగాణ ఉద్యమ సమయంలో ఉన్న తెలంగాణ తల్లి విగ్రహమే అసలు సిసలు.. విగ్రహమని ప్రజలకు చాటి చెప్పే కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్నట్టు కవిత తెలిపారు. జొన్న కంకి, బతుకమ్మ లేని తెలంగాణ విగ్రహం.. దేనికీ పనికిరాదన్నారు. బతుకమ్మ అగ్రవర్ణాల పండుగ కాదని.. తెలంగాణలోని ప్రతి గడప పండగని తెలిపారు. ఈ విషయం కూడా తెలియని వారు.. రాష్ట్రంలో విగ్రహాల రాజకీయం చ్చేన్నారని మండిపడ్డారు. కాగా, కవిత ప్రతిపాదనకుకవులు, రచయితలు, తెలంగాణ ఉద్యమ నాయకులు మద్దతు తెలిపారు.

## జమిలి బిల్లులోని లా పాయింట్ వివరించిన సాయిరెడ్డి

మొదటి పేజి తరువాయి

కేంద్ర ప్రభుత్వానికి అందజేసింది కూడా. దీనిపై తాజాగా కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఇదే ముసాయిదా బిల్లును ప్రస్తుత పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో సభలో ప్రవేశ పెట్టబోతోంది. కేంద్ర కేబినెట్ ఆమోదం పొందిన నేపథ్యంలో దీన్ని సభలో టేబుల్ చేయడానికి లైన్ క్లియర్ అయింది. ఈ పరిణామాలపై వైఎస్ఆర్సీపీ రాజ్యసభ సభ్యుడు విజయసాయి రెడ్డి మాట్లాడారు. 2027లో జమిలి ఎన్నికలు రాబోతున్నాయని పునరుద్ఘాటించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఆ ఏడాదే ఎన్నికలు ఉంటాయని తేల్చి చెప్పారు. అధికార భారతీయ జనతా పార్టీ, ఎన్డీఏ సంకీర్ణ కూటమి గెలిచే అవకాశాలు లేకపోతే తప్ప ఎన్నికలు వాయిదా పడబోవని అన్నారు. విశాఖపట్నంలో వైసీపీ కార్యాలయం ప్రారంభోత్సవానికి విజయసాయిరెడ్డి, మాజీ మంత్రులు బొత్స సత్యనారాయణ, గుడివాడ అమర్‌నాథ్, పలువురు పార్టీ నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సాయిరెడ్డి మాట్లాడారు. జమిలి ఎన్నికలు సహా పలు అంశాలను ప్రస్తావించారు ఎన్నికలను ఎప్పుడు నిర్వహించాలనేది ప్రభుత్వమే నిర్ణయిస్తుందనే పాయింట్ వన్ నేషన్ వన్ ఎలక్షన్ బిల్లులో స్పష్టంగా పొందుపరిచారని సాయిరెడ్డి వివరించారు. ఎన్నికల వాతావరణం తమకు అనుకూలంగా లేకపోతే కేంద్ర ప్రభుత్వం వాయిదా వేసుకుంటుందే తప్ప 2027లో జమిలి నిర్వహించాలని ఇదివరకే నిర్ణయం తీసుకుందని అన్నారు. సాధారణంగా ఆ ఏడాది జూన్‌లో దేశవ్యాప్తంగా ఎన్నికలు జరిగే అవకాశం ఉందని, తన అంచనా ప్రకారం సెప్టెంబర్‌లో ఉండొచ్చని పేర్కొన్నారు సాయిరెడ్డి. 2027లో జమిలి ఎన్నికలకు మాత్రం అందరూ సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. తమ ప్రభుత్వ హయాంలో పార్టీ కార్యకర్తలకు అన్యాయం జరిగిందనే మాట వాస్తవమేనని అంగీకరించారు. వైఎస్ఆర్సీపీకి బలం నాయకులు కాదు..కార్యకర్తలనని తేల్చి చెప్పారు. కలసికట్టుగా పని చేసి పార్టీని మరింత బలోపేతం చేద్దామని, చంద్రబాబు కూటమి ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులు పెట్టినా ఎదుర్కొంటామని, కార్యకర్తలకు అండగా ఉంటామని అన్నారు.

## ఒకే దేశం - ఎన్నిక బిల్లుపై కేంద్రం పునరాలోచన..? 16న పార్లమెంట్‌లో బిల్లు పెట్టేది అనుమానమే..!

మొదటి పేజి తరువాయి

కేంద్రపాలిత ప్రాంతాల చట్టాలు (సవరణ బిల్లు), 2024కి ఆమోద ముద్ర వేసింది. ఆ తర్వాత శుక్రవారం సాయంత్రం బిల్లులకు సంబంధించిన ప్రతులను సభ్యులకు పంపిణీ పూర్తయ్యింది. ఈ క్రమంలో కేంద్రం బిల్లులను ప్రవేశపెడుతుందా? లేదా? అన్నది చర్చనీయాంశంగా మారింది. వాస్తవానికి జమిలీ ఎన్నికల కోసం రాజ్యాంగంలో కొత్తగా 82ఎ అధికరణను చేర్చాల్సి రానున్నది. పార్లమెంట్ పదవీకాలంలో మార్పు కోసం 83 అధికరణ, అసెంబ్లీ పదవీకాలం సవరణ కోసం 327 అధికరణను సవరించాల్సి ఉంటుంది. మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలోని అత్యున్నత స్థాయి కమిటీ సిఫారసుల మేరకు రాజ్యాంగ (129వ సవరణ) బిల్లును కేంద్రం రూపొందించిన విషయం తెలిసిందే. ముసాయిదా బిల్లుల ప్రకారం సార్వత్రిక ఎన్నికల తర్వాత లోక్‌సభ మొదటి సమావేశానికి రాష్ట్రపతి నోటిఫై చేసిన తేదీ నుంచి ఏకకాల ఎన్నికలు అమలులోకి వస్తాయి. రాజ్యాంగ సవరణ బిల్లు ప్రకారం.. ఈ నియమిత తేదీ తర్వాత ఎన్నికైన అన్ని రాష్ట్రాల అసెంబ్లీల పదవీ కాలాలు, లోక్‌సభ పూర్తికాల వ్యవధితో పాటు ముగిసేలా తగ్గిస్తారు. తద్వారా ఏకకాల ఎన్నికలకు మార్గం సుగమమవుతుంది. 2024 లోక్‌సభకు సంబంధించి మొదటి సమావేశం ముగిసిందున.. తదుపరి లోక్‌సభ ఎన్నికలు 2029లో జరుగుతాయి. ఆ లోక్‌సభ తొలి సమావేశంలో రాష్ట్రపతి నోటిఫై చేస్తే.. ఆ లోక్‌సభ పూర్తి పదవీ కాలం ఉంటే 2034లో తొలి విడత జమిలీ ఎన్నికలు జరుగుతాయి. బిల్లు ప్రకారం అసెంబ్లీలకు ఉన్న నిబంధనలు కేంద్ర పాలిత ప్రాంతాలైన ఢిల్లీ, జమ్మూ కశ్మీర్, పుదుచ్చేరికి వర్తిస్తాయి. కొత్త జమిలి ఎన్నికల బిల్లు ప్రకారం నిర్దేశిత కాల పరిమితి కన్నా ముందే పార్లమెంట్, రాష్ట్ర, యూటీల అసెంబ్లీలు రద్దయితే, ఆయా అసెంబ్లీలకు, పార్లమెంట్‌కు మిగిలి ఉన్న కాలానికి మాత్రమే మధ్యంతర ఎన్నికలు జరుగుతాయి.

## నాగులప్రతిష్ట కార్యక్రమంలో హాజరైన వైకాపా ఇన్చార్జ్ ఎస్.ఎల్ ఈరలక్కప్ప



గుడిబండ (జనం రిపోర్టర్ ):మండల పరిధిలోని శంకరగల్లు గ్రామంలో నాగులప్రతిష్ట కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మడకశిర నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ ఎస్ ఎల్ ఈరలక్కప్ప హాజరయ్యారు వారికి వైయస్సార్ సిపి నాయకులు సాదరంగా స్వాగతం పలికి ప్రత్యేక



పూజా కార్యక్రమం నిర్వహించారు అనంతరం ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు ఆమరణ నిరాహార దీక్ష చేసిన అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా వైఎస్ఆర్సీపీ నాయకులుతో కలిసి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమాలలో స్థానిక ఎంపిటిసి పుష్పలత నాగేంద్ర,మాజీ ఒక్కలింగ సంఘం డైరెక్టర్ నాగన్న,మందలపల్లి సర్పంచ్ అశ్వత్,ఉప సర్పంచ్ అళ్ళెప్ప,మండల బిసి సెల్ పాండు,మాజీ డీలర్లు,కిట్టప్ప,తిమ్మే గౌడ్,నాయకులు రమేష్,లక్ష్మీనరసప్ప,చిత్తయ్య నాగరాజు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## నవ్యాంధ్ర దివ్యాంగుల సేవా సమితి ఆధ్వర్యంలో పత్తి కృష్ణ గారి సహకారంతో వృద్ధురాలికి సరుకులు పంపిణీ



పొదిలి (జనం రిపోర్టర్ ):అనారోగ్య పరిస్థితులలో, ఆర్థిక ఇబ్బందుల్లో ప్రకాశం జిల్లా పొదిలి బ్రహ్మంగారి గుడి ప్రక్కన నివాసం ఉంటున్న పోతురాజు కోటమ్మ గారి కుటుంబానికి ప్రతి నెలా నిత్యావసర వస్తువులు అందించే ప్రయత్నం లో బాగం గా రెండవ నెల ఈ %ణవఎవఎవతీ%-2024 నెలకు కూడా 1000/- రూపాయల లో మన నవ్యాంధ్ర దివ్యాంగుల సేవా సమితి తరపున నిత్యావసర వస్తువులు అందించడం జరిగింది పోతురాజు కోటమ్మ గారు ఎటువంటి ఆధారం లేక అద్దె ఇంట్లో నివసిస్తూ కొడుకులు కూతుర్లు పట్టించుకోక పెన్షన్ కూడా రాక తినడానికి తిండి కూడా లేక ఎటు వెళ్లాలో అర్థం కాని నిస్సహాయ పరిస్థితుల్లో ఉన్నారు. దీని సందర్భంగా ఫౌండర్ నరసింహారావు మాట్లాడుతూ కష్టం లో ఉన్న ఒక కుటుంబానికి సాటి మనిషి అందించే చిన్న సహాయం కూడా వారికి కొంత భరోసా ఇస్తుంది అనే మంచి ఆలోచనతో ఈ కుటుంబం పరిస్థితి ని నవ్యాంధ్ర దివ్యాంగుల సేవా సమితి వరకు తీసుకు వచ్చి ప్రతి నెలా మన నవ్యాంధ్ర దివ్యాంగుల సేవా సమితి తరపున ఆ కుటుంబానికి సహాయం అందించే బాధ్యత తీసుకున్న పెద్దలు మోర బోయిన రంగ లక్ష్మి గారికి ధన్యవాదములు తెలుపుకుంటూ అదేవిధంగా పోతురాజు కోటమ్మ గారికి ప్రతి నెల సరుకులు అందిస్తున్న పత్తి కృష్ణ గారికి నవ్యాంధ్ర దివ్యాంగుల సేవాసమితి తరపున మరియు సమితికి సపోర్ట్ చేస్తున్న కుటుంబ సభ్యుల తరపున హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఫౌండర్ నరసింహారావు, రంగ లక్ష్మి, ఆంజనేయులు, రాధా, శ్రీను, బ్రహ్మ రెడ్డి, గౌసియా తదితరులు పాల్గొన్నారు

## సంక్షేమ హాస్టల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించండి : ఎస్ఎఫ్ఐ



ఆత్మకూరు వనపరి(జనం రిపోర్టర్ ): ఆత్మకూరు మండల పరిధిలో భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో బీసీ హాస్టల్ అకస్మాత్కంగా పరిశీలించడం జరిగింది.ఈ సందర్భంగా భారత విద్యార్థి ఫెడరేషన్ వనపర్తి జిల్లా అధ్యక్షులు కె రాఘవ మాట్లాడుతూ సంక్షేమ హాస్టల్లో నెలకొన్న సమస్యలన్నింటినీ ప్రభుత్వం పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. ఆత్మకూరు బీసీ హాస్టల్ ఉన్నటువంటి సమస్యలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఆత్మకూరు బీసీ హాస్టల్లో సొంత భవనం లేక కిరాయి భవనంలో ఉండవలసిన పరిస్థితి విద్యార్థులకు వస్తుందని అన్నారు కొన్ని సంవత్సరాలు నుంచి ఇదే పరిస్థితి ఉంది అని అన్నారు అధికారులకు తెలిసినప్పటికీ ఎవరు కూడా పట్టించుకోవడంలేదని అన్నారు ఎటువంటి ప్రయోజనం లేకుండా అయిపోయింది తక్షణమే స్పందించి సొంత భవనం నిర్మించాలని లేదంటే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి రమేష్ మండల నాయకులు భాను, ప్రణయ్ , కార్తీక్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి మన్నే జీవన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పసుల నీరజ్



అమరచింత నర్వ (జనం రిపోర్టర్ ):రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్సీ అభ్యర్థి జీవన్ రెడ్డికి శనివారం రాష్ట్ర ఎక్స్ ఎంపీటీసీల సంఘం జిల్లా వైస్ ప్రెసిడెంట్ పసుల నీరజ్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సన్నిహితుడు ,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ఎమ్మెల్సీ కంటెస్టెడ్ అభ్యర్థి ఎంగ్ డైనమిక్ నాయకులు మన్య జీవన్ రెడ్డికి శాలువా పూలమాలలతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## వైభవోపేతంగా అయ్యప్ప దీక్షపరుల ఇరుముడి కార్యక్రమం





రేపల్లె (జనం రిపోర్టర్ ):స్థానిక ఇసుకపల్లి చెన్న మల్లేశ్వర స్వామి దేవస్థానంలో గురు స్వామి గోపి గురు స్వామి ఆధ్వర్యంలో రఘు గురు స్వామి వారి బృందం యొక్క ఇరుముడి కార్యక్రమం అంగరంగవైభవంగా జరిగింది. ఆదివారం నాడు జరిగిన ఈ కార్యక్రమంలో 11మంది కన్నె స్వాములతో కలిపి 38 అయ్యప్ప దీక్షా పరులు ఇరుముడి ధరించి శబరి యాత్రకు వెళ్ళటం జరుగుతుంది. గోపి గురు స్వామి మొదటగా గణేష పూజ నిర్వహించి అయ్యప్ప దీక్షా పరులకి ఇరుముడులను కట్టి వచ్చిన భక్తులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమానంతరం గోపి గురు స్వామి మాట్లాడుతూ అయ్యప్ప దీక్ష ధరించిన స్వాములందరూ మండల కాలం ఎంతో కఠోరమైనటువంటి నియమ నిబంధనలతో దీక్షను చేసి ఈ రోజు శబరి యాత్రకు వెళ్లానున్నారు.ఈ దీక్షలో ముఖ్యంగా సత్ప్రవర్తన, క్రమశిక్షణ, దాతృ స్వభావం లాంటి మరెన్నో సుగుణాలు అలవరతాయని గురు స్వామి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో గోగినేని రఘు గురుస్వామి, 18వ పడిలో వెళ్తున్న సృజన్ గురుస్వామి, అగస్త్య గురుస్వామి, భాష్యం పాఠశాల ప్రిన్సిపల్ కృష్ణా రెడ్డి స్వామిలి మరియు రఘు స్వామి యొక్క బృందం పాల్గొన్నారు. ఈ శబరి యాత్ర సందర్భంగా ఆలయ ప్రాంగణం అంత కూడాను స్వాములు, బంధువులు మరియు భక్తులతో కిటకిటలాడింది.

## ప్రతి కార్యకర్తకు అండగా ఉంటా:- అంబటి



పొన్నూరు(జనం రిపోర్టర్ ):కూటమి ప్రభుత్వం ఇటీవల పెదకాకానికి గ్రామానికి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా యాక్టివిస్ట్ షేక్ గోపిలాల్ పై అక్రమ కేసులు బనాయించి కక్షపూరితమైన ధోరణిని అవలంబించి జైలుపాలు చేయడం జరిగినది .ఈ సందర్భంగా జైలు నుంచి తనను బెయిల్ మీద విడుదల అగుటకు సహకరించిన పొన్నూరు నియోజకవర్గ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ ని మర్యాదపూర్వకంగా కలుసుకొని షేక్ గోపి లాల్ కృతజ్ఞతలు తెలియజేశారు.

## అమరజీవి పొట్టి శ్రీరాములు గారి 72వ వర్ధంతికి ఘన నివాళులు...



రేపల్లె (జనం రిపోర్టర్ ): పొట్టి శ్రీరాములు గారి 72వ వర్ధంతి సందర్భంగా డిసెంబరు 15 ఆదివారం క్యాంపు కార్యాలయంలో ఆ మహనీయుడికి నా ఘన నివాళి అర్పిస్తున్నాను. ఉమ్మడి మద్రాసు రాష్ట్రం నుంచి వేరు చేసి తెలుగు వారికి ప్రత్యేక రాష్ట్రం ఇవ్వాలని ఆయన సాగించిన మహత్తర పోరాటం మరువలేనిది. తెలుగువారి ప్రతిష్ట కోసం ప్రాణత్యాగం చేసి అమరుడైన ఆయన కీర్తి ఆచంద్రతారార్కం నిలుస్తుందనడంలో సందేహం లేదు. త్యాగమూర్తుల జీవితాలను మనం ఆదర్శంగా తీసుకోవాలి. వారు చూపిన బాటలో నడవాలి. అదే వారికి మనమిచ్చే నిజమైన నివాళి. త్యాగధనుడైన పొట్టి శ్రీరాములు స్ఫూర్తితో ప్రతి తెలుగువాడు ముందుకు సాగాలి. ప్రగతి సాధించాలి అన్నారు.

# రాజ్యసభ సభ్యులు గా ఆర్ కృష్ణయ్య ఏకగ్రీవం

భాజాపాకు కృతజ్ఞతలు తెలిపిన జాతీయ

బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిగుర్ల శ్రీనివాస్



కరీంనగర్ అర్బన్ (జనం రిపోర్టర్ ):జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు టైగర్ ఆర్ కృష్ణయ్య గారు రాజ్యసభ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికైనా సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిగుర్ల శ్రీనివాస్ కురుమ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీకి బీసీ కుల సంఘాలు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం తరపున కృతజ్ఞతలు తెలిపారు. బీసీ సంక్షేమ సంఘం ఏర్పాటు చేసి విద్యారంగంలో రాజకీయ రంగంలో ఎన్నో మార్పులు చేర్పుల కోసం పోరాటం చేసి స్కాలర్షిప్ కోసం హాస్టళ్ల కోసం బీసీలకు గురుకుల పాఠశాలలు కోసం అదేవిధంగా రాజకీయంగా బీసీలకు ప్రత్యేక రిజర్వేషన్ కొరకై మరియు విద్యార్థుల స్కాలర్షిప్ కొరకు ఎన్నో ఉద్యమాలు చేసి బీసీలకు అండ ఉండి ఏ ప్రభుత్వం వచ్చినా నిలదీసి అడిగి బీసీల తరఫున పోరాటాలు చేసి ఈరోజు బీసీ విద్యార్థులు విద్యాపరంగా ఎంతో ఉన్నత స్థానంలో ఉన్నారంటే అది టైగర్ కృష్ణయ్య గారి పోరాట ఫలితమే. జాతీయస్థాయిలో ఎన్నో ఉద్యమాలు. పోరాటాలు. చేసిన ఉద్యమ సూర్యుడు 50 సంవత్సరాలుగా అలుపెరుగని పోరాటలు చేసి సెంట్రల్ లో కులఘణన చేపట్టి బీసీ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని పోరాడుతున్నటైగర్ ఆర్ కృష్ణయ్య గారికి భారతీయ జనతా పార్టీ తరపున ఏకగ్రీవంగా రాజ్యసభ సభ్యునిగా ఎన్నిక చేసినందుకుగాను ఆంధ్రప్రదేశ్ భారతీయ జనతా పార్టీకి మరియు తెలుగుదేశం పార్టీకి జనసేన పార్టీకి తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం తరపున రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిగుర్ల శ్రీనివాస్ ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపినారు

## పొన్నూరులో అమరజీవికి ఘన నివాళి





పొన్నూరు (జనం రిపోర్టర్ ):గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణంలో అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు పవిత్ర శృతి పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముందు గాంధీ బొమ్మ సెంటర్ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీగా బయలుదేరి జి బి సి రోడ్డు మీదగా అమరజీవి శ్రీరాములు అమర్ రహే అంటూ నినాదాలు చేస్తూ ప్లకార్డులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బాపనపల్లి ప్రభాకర్ రావు, అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు పవిత్ర శృతి పరిరక్షణ సమితి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి , గుంటూరు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తాటికొండ వెంకట శివరామకృష్ణ, పొన్నూరు పట్టణ ఆర్యవైశ్య సంఘం కోశాధికారి కోట రవి , మహిళా విభాగ గుంటూరు జిల్లా అధ్యక్షురాలు లింగమల్లు పద్మజా, పొన్నూరు పట్టణ అధ్యక్షులు పోలిశెట్టి వెంకట సుబ్బారావు, కార్యదర్శి కొమ్మూరి భీమేశ్వరరావు, కోశాధికారి తాటికొండ ఉమామహేశ్వరరావు, మహిళా విభాగ అధ్యక్షురాలు మాటూరి లక్ష్మీ, కార్యదర్శి ఊటుకూరి రత్నకుమారి, బొలిశెట్టి పూజిత, మద్దాలి నాగేశ్వరరావు, షణ్ముఖ ,రాజ్ కుమార్, అవ్వారు వెంకటేశ్వర్లు, తాటికొండ శివ నాగేంద్ర %శీ% ,చీమకుర్తి మధుసూదన్ రావు, తుమ్మలపెంట వెంకట మధుకర్ ,అధ్యక్షులు జొన్నాదుల సుధాకర్, కుమారస్వామి, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బొలిశెట్టి రోశయ్య గుప్త, కోశాధికారి ఆలపాటి సాంబశివరావు, ఆలపాటి నారాయణ, యాక్కల దత్తాత్రేయులు, కొల్లిపర రమేష్, తుమ్మలపెంట భావనారాయణ, గురుబాలు , ఆర్యవైశ్య నాయకులు పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## అమరజీవి పొట్టి శ్రీరాములు ఆశయాలను కొనసాగించాలి ఎస్.ఐ ఎం.



వెంకటేశ్వర్లు వేటపాలెం (జనం రిపోర్టర్ ):అమరజీవి పొట్టి శ్రీరాములు ఆశయాలను కొనసాగించాలి అన్ని ఎస్.ఐ ఎం.వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక వేటపాలెం ఆంధ్ర బ్యాంకు సెంటర్లో అమర జీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి వాసవి ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విగ్రహానికి పూలమాలలు వేసి ఎస్ ఐ ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్.ఐ మాట్లాడుతూ అమరజీవి ఆశయాలకు అనుగుణంగా యువత పనిచేయాలని అన్నారు.అమరజీవి పొట్టి శ్రీరాములు ఆశయాలు ప్రతి




ఒక్కరికి స్ఫూర్తిదాయకం కావాలని అయన అన్నారు. పొట్టి శ్రీరాములు వర్ధంతిని పురస్కరించుకొని మహోన్నత ఆశయ సాధనలో అమరజీవి అమరులయ్యారని కొనియాడారు.అమరజీవి పొట్టి శ్రీరాములు ఆత్మార్పణం చేసి ఒక మహోన్నత త్యాగానికి స్ఫూర్తిదాయకంగా నిలిచారని ఆయన అన్నారు. అనంతరం నిరుపేదలకు ఎస్.ఐ ఎం వెంకటేశ్వర్లు చేతుల మీదుగా అన్న దానం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో తెలుగుదేశం నాయకుడు దో గుపర్తి బాలకృష్ణ,గట్టా రమేష్,శీరామ్ గోవర్ధన్రావు,తేజ,సుమన్,పొన్నూరి రమేష్,తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామికి పూజలదించిన వైసీపీ నేత అంబటి.



పొన్నూరు (జనం రిపోర్టర్ ): గుంటూరు జిల్లా పొన్నూరు మండలం మామిళ్ళపల్లి గ్రామం లో ఆదివారం అయ్యప్ప నామస్మరణ అభిషేక భజనలతో దద్దరిల్లిపోయింది. ఈ సందర్భంగా మామిళ్ళపల్లి గ్రామస్తులు ఏర్పాటు చేసుకున్న మణికంఠుడి అభిషేక భజన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పొన్నూరు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ పాల్గొన్నారు. అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు అందించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం అయ్యప్ప స్వాములకు జరిగిన సద్ది కార్యక్రమంలో పాల్గొని వారికి సద్ది వితరణ చేశారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అమరజీవి పొట్టి శ్రీరాములు ఆశయ సాధనకు కృషి చేయాలి



రేపల్లె (జనం రిపోర్టర్ ): అమర్ జీవి పొట్టి శ్రీరాములు ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలనిమున్సిపల్ కమిషనర్ సాంబశివరావు అన్నారు.ఆదివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కౌన్సిల్,ఛైర్పన్ ఆధ్వర్యంలో జరిగిన వర్ధంతి వేడుకల్లో వారు పాల్గొని మాట్లాడారు అంకమ్మ చెట్టు వద్ద ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి,ఆర్యవైశ్యులుపొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మున్సిపల్ కార్యాలయంలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి కౌన్సిల్ సభ్యులు వైస్ చైర్మన్లు జి ప్రశాంత్ కుమార్ టికె వి గుప్త పులమలలు వేచి నివాళులర్పించారుఈ కార్యక్రమంలో చదలవాడ శ్రీనివాసరావు .కౌన్సిలర్ల కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

## ఘనంగా అమరజీవి పొట్టి శ్రీరాములు 72వ వర్ధంతి వేడుకలు

తెలుగువారి కోసం ప్రాణాలు అర్పించిన

పొట్టి శ్రీరాములు చిరస్మరణీయుడు జ్యోతుల నవీన్



కాకినాడ జిల్లా, జగ్గంపేట, (జనం రిపోర్టర్ ):స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో జగ్గంపేట ఆర్యవైశ్య సేవా సంఘం ఆధ్వర్యంలో అమరజీవి పొట్టి శ్రీరాములు 72వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ జ్యోతుల నవీన్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలవేసి అంజలి ఘటించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ భాషా ప్రయుక్త రాష్ట్రాల కోసం పోరాడిన మొట్టమొదటి వ్యక్తి పొట్టి శ్రీరాములు అని తెలుగు వారిని గుర్తించి ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు చేయాలని 58 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలను అర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాములు చిరస్మరణీయుడని ఆయన వర్ధంతిని రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ రోజు అమరావతిలో ఘనంగా నిర్వహిస్తుందని ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా హాజరవుతారని నవీన్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ అప్పలరాజు, జగ్గంపేట ఎంపీపీ అత్తులూరి నాగబాబు, జేవియర్ గ్రూప్స్ అధినేత జీను మణిబాబు, బొండా వీరసత్య, వెంట్రా ప్రగడ శ్రీరామ చంద్రమూర్తి, బొండాడ జగన్, మానేపల్లి వీర్రాజు గుప్తా, ఆర్యవైశ్య సేవా సంఘం, వాసవి క్లబ్, వనిత క్లబ్, వాసవి బీటెక్ తదితర సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## పూర్ణాహుతి మహాయజ్ఞం లో పాల్గొన్న టీ డి పి నాయకులు



రేపల్లె (జనం రిపోర్టర్ ):నిజాంపట్నం శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ ప్రాంగణంలో పూర్ణాహుతి మహా యజ్ఞంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న రాష్ట్ర రెవెన్యూ రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్స్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరుడు శివప్రసాద్ మరియు జడ్పిటిసి సభ్యులు నర్రా సుబ్బయ్య దంపతులు, రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ రామకృష్ణ మరియు ఆర్య వైశ్యులు పాల్గొన్నారు .ఈ సందర్భంగా శివప్రసాద్ మాట్లాడుతూ నియోజక వర్గం ప్రజలు ఆయురారోగాయలు అష్ట ఐశ్వర్యాలు కలిగి ఉండాలని భగవంతుని ప్రార్థిస్తూ నామన్నారు.

## శ్రీ సద్గురు మాణిక్య ప్రభు ఆశీర్వాదాలు తీసుకున్న చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ (జనం రిపోర్టర్ ): నవాబ్ ఓపెన్ మండల కేంద్రంలోని శ్రీ సద్గురు మాణిక్య ప్రభు జయంతి ఉత్సవాల సందర్భంగా చెవి నియోజకవర్గ ఎమ్మెల్యే కాలే యాదయ్య పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూదత్తాత్రేయుని మూడవ అవతారమైన శ్రీ సద్గురు మాణిక్య ప్రభు జయంతి వేడుకలు ఈ నెల 11 వతేదీ నుంచి 16 వతేదీవరకు వైభవంగా జరుగనున్నాయి..ఇక్కడ మాణిక్య ప్రభువు గాధీ( పీఠము) స్థాపించ నాటి నుండి ఇది 84 వ వార్షికోత్సవము.11వతేదీ మాణిక్య ప్రభువు 159 వ పుణ్యతిథి ఆరాధనా పూజ లతో ఉత్సవం ప్రారంభం జరుగుతుంది..ప్రతిరోజా ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు సంపూర్ణ వైదిక పద్ధతిలో మాణిక్య ప్రభువు మహాపూజా



జరుగుతుంది..సోమయాగ గరుడ చయన యాజులైన.. శ్రీ బాలమార్తండమహారాజుగారి సర్వాధ్యక్షతన పూజలు ఉత్సవం జరుగుతుంది.15వతేదీ మాణిక్య ప్రభువు 207 వజయంతి విశేష రాజోపచార సేవా.. పూజా .ఉంటుంది..తదుపరి.గోపాళకాల ఉత్సవం..జరుగుతుంది..మధ్యాహ్నం2గంటలనుంచి ఆంజనేయస్వామి ఊరేగింపు నిర్వహిస్తారు ఇందులో.విశిష్ట అతిథిగా శ్రీ వేంకటదాసు మహారాజు ఉమ్మెంతల పీఠాధిపతులు పాల్గొంటారు..16 వతేదీ రాత్రి 9 గంటలనుంచి తెల్లవారుజామున5గంటలవరకు శ్రీమాణిక్యప్రభు సంగీత దర్బార్ కార్యక్రమము.. ఉంటుంది..దర్బారు ముగింపులో 17వ తేదీ ఈదయం 5గంటలకు శ్రీమహారాజు భక్తాదులకు దర్బారు ప్రసాదం అందజేయటంతో ఆరు రోజుల ఉత్సవం పూర్తి ఔతుంది..భక్తాదులు ఇట్టి ఉత్సవంలో పాల్గొని ప్రభుదర్శనం చేసుకుని ప్రభు అనుగ్రహం పొందగలరని అన్నారు. ఈ కార్యక్రమంలో నవాబుపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మేడిపల్లి వెంకటయ్య, బి బ్లాక్ అధ్యక్షుడు పోలీస్ మధుసూదన్ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు ధడక్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు తలర శేఖర్,వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చిట్టీపు మల్లారెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ రామ్ రెడ్డి, మాజీ మండల మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రశాంత్ గౌడ్, కందడ నాగిరెడ్డి, ఆసి రెడ్డి గారి రంగారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేవంత్ రెడ్డి, డైరెక్టర్లు చిట్టీపు రాజశేఖర్ రెడ్డి, ఖదీర్, కౌకుంట్ల వెంకటేశం, కందడ నరసింహారెడ్డి, నాయకులు కార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ పొట్టి శ్రీరాములు ఆత్మార్పణం దినోత్సవం



రేపల్లె (జనం రిపోర్టర్ ):అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ దినం సందర్భంగా ప్రతి శ్రీరాములు గారికి మండల ప్రజా పరిషత్ కార్యాలయం రేపల్లె నందు ఘన నివాళి ఎంపీడీవో శోభారాణి తెలియజేశారు. ఆది వారం ఆమె మాట్లాడుతూ తెలుగు మాట్లాడే వారికి ప్రత్యేక రాష్ట్రం ఆమరణ దీక్ష చేసిన గొప్ప వ్యక్తి శ్రీరాములు అన్నారు ఆయన ఆశయాలు ప్రతిఒక్కరికీ అధర్శమ్మన్నారు ఈకార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా పాలనలో గూడులేని నిరుపేదలకు సొంతింటి కలను నిజం చేస్తాం : మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అర్ధ. సుధాకర్ రెడ్డి..!!





వికారాబాద్ జిల్లా ప్రతినిది(జనం రిపోర్టర్ ):వికారాబాద్ మున్సిపల్ లోని వార్డు నెంబర్ 33 బిటిఎస్ కాలనీలో తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ గారి ఆదేశాల మేరకు నిరుపేద కుటుంబాలకు మంచి జరగాలని సదుద్దేశంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటుచేసిన ఆరు గ్యారెంటీలో ఒకటైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కార్యక్రమాన్ని ఈరోజు 33 వ వార్డులో ప్రారంభించిన పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అర్ధ సుధాకర్ రెడ్డి ఈ సందర్భంగా గత పది సంవత్సరాలుగా గడిచి టిఆర్ఎస్ ప్రభుత్వం నిరుపేదలకు ఎలాంటి ఇల్లు మంజూరు చేయలేదని ముఖ్యంగా వికారాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇచ్చినటువంటి రాజీవ్ గృహకల్ప మరియు ఇందిరమ్మ ఇల్లు మాత్రమే ప్రజలకు మేలు కలిగించాయని మళ్లీ ఇప్పుడు అదే కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రజా పాలనలో ప్రజలకు ఇల్లు అందిస్తున్నామని మొదటి విడతలో భాగంగా ఖాళీ స్థలం ఉన్న ప్రతి ఒక్క నిరుపేద కుటుంబానికి (5 లక్షల రూపాయలు లకు 6లక్షలు )ఆర్థిక సహాయం అందించి వారి సొంతింటి కలను నెరవేరుస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ వార్డు కమిటీ సభ్యులు, మున్సిపల్ వార్డు ఆఫీసర్ తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా ఐడియల్ 2001 బ్యాచ్ రీయూనియన్.



పొన్నూరు (జనం రిపోర్టర్ ):గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణం లో కేజీ టూ పిజి విద్యనందించి ఒక వెలుగు వెలిగిన ఐడియల్ కాన్వెంట్ 2001 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం అంగరంగ వైభవంగా జరిగింది. 'హనరింగ్ టీచర్స్' పేరిట దేశవిదేశాల్లో చదువుకున్న విద్యార్థులంతా ఒక చోట చేరి తమ ఉన్నతికి తోడ్పాటు నందించిన ఐడియల్ కాన్వెంట్ వ్యవస్థాపకులు స్వర్గీయులు రావులపల్లి సాంబశివరావు, ఉషారాణి గార్లకు ఘన నివాళులు అర్పించి, వారి సేవలను కొనియాడారు. అదేవిధంగా చదువు చెప్పిన ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు మాట్లాడుతూ 'ఐడియల్ సంస్థతో తమకున్న అనుబంధాన్ని గుర్తుతెచ్చుకుని, సాంబశివరావు, ఉష రాణి తమను కుటుంబసభ్యుల్లా చుసిన విధానాన్ని గుర్తుచేసుకున్నారు. విద్యార్థులంతా ఇలా ఒకచోట చేరి తమ ఆత్మీయ వేడుకల్లో ఇలా టీచర్స్ ను గౌరవించటం ఆనందాన్నిచ్చిందన్నారు. ఇక విద్యాసంస్థ కుటుంబ ప్రతినిధిగా శైవలా హాజరై సంస్థ స్వర్ణోత్సవ వేడుకలకు ఈ ఆత్మీయ సమ్మేళనం ద్వారా నాంది పలకటం సంతోషమని, ఐడియల్ కాన్వెంట్ స్వర్ణోత్సవ వేడుకలను ఘనంగా జరిపి సంస్థ వ్యవస్థాపకులు ఆశయాన్ని నెరవేర్చేందుకు సహకారాన్ని కోరారు. విద్యార్థులు తమ విద్యాసంస్థ తో, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులతో స్నేహితులతో తమతమ అనుబంధాలను గుర్తుతెచ్చుకుని ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఐడియల్ కాన్వెంట్ పూర్వ ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు మాథ్స్ రవి మాస్టారు, తెలుగు కృష్ణవేణి, ఫిజిక్స్ గంగాధర్, హిందీ శ్రీనివాస్, కెమిస్ట్రీ చంద్రశేఖర్, బయాలజీ మణికుమారి, సోషల్ కలాం, గణిత ఉపాధ్యాయినులు పావని, మాధవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బ్యాచ్ విద్యార్థి దిలీప్ ఆర్, బల్లాల్ అవార్డు గ్రహీత కంచర్ల రఘు వీరాచారి కి మరింత రాణించాలని ఈ క్రమంలో మరన్ని అంతర్జాతీయ అవార్డులు రావాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బ్యాచ్ విద్యార్థినీ, విద్యార్థులు అందే దిలీప్, కోట సీతారాం, ఇస్మాయిల్, కార్తీక్, తిరువీధుల రాజశేఖర్, రఫీ, పొన్నూరు చాణిక్య స్కూల్ ఫౌండర్ గాయత్రీ, సమీరా, గాయత్రీ, మాధవి, సరస్వతి, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల బోధనేతర సిబ్బంది సంక్షేమానికి కృషి ఘనంగా 6 వ వార్షికోత్సవ వేడుకలు




నందలూరు, (జనం రిపోర్టర్ ):విజయవాడలో గల ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఎన్జీవో హెూం నందు మహాత్మ జ్యోతి భా పూలే ఆంధ్ర ప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల బోధనేతర సిబ్బంది సంఘం 6 వ వార్షికోత్సవం వేడుకలు గౌరవ అధ్యక్షులు శివకాంత్ మరియు అధ్యక్షులు మనోహర్ నాయుడు ల ఆధ్వర్యంలో అట్టహాసంగా జరిగాయి. ఈ సమావేశానికి మహాత్మ జ్యోతి భా పూలే ఆంధ్ర ప్రదేశ్ వెనుకబడిన తరగతుల బోధనేతర సిబ్బంది సంఘం ఉమ్మడి కడప జిల్లా అధ్యక్షులు మరియు రాష్ట్ర జాయింట్ సెక్రటరీ ప్రశాంత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని అప్కోస్ సిబ్బందికి మినిమం టైం స్కేల్ మరియు కాంట్రాక్టు బోధనేతర సిబ్బందిని రెగ్యులరైజేషన్ చేయలని కోరారు. ఇందుకు రాష్ట్ర అధ్యక్షులు శివకాంత్ స్పందించి




గురుకుల రెగ్యులర్ ఉద్యోగులకు రిటైర్మెంట్ వయసును ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి 62 సంవత్సరాల వరకు అమలయ్యేలా చూస్తామన్నారు. అలాగే ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజేషన్ మరియు అప్కోస్ ఉద్యోగులకు మినిమం టైం స్కేల్స్ వర్తింపచేసేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ సంఘం ఎప్పుడు ఉద్యోగుల అభ్యున్నతికి పాటుపడుతుందని, ఎటువంటి ప్రలోభాలకు లొంగవద్దని ఆయన అన్నారు. ముమ్ముందు ఏపీ జేఏసీ మరియు ఫెడరేషన్ ఆఫ్ గురుకుల రెసిడెన్షియల్ టీచర్ ఎంప్లాయిస్ ఆర్గనైజేషన్ లతో కలిసి మన సంఘా బోధనేతర సిబ్బంది అభ్యున్నతికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ కృష్ణ మోహన్, ఎఫ్ జి ఆర్ టీఈవో చైర్మన్ సల్మాన్ రాజు, ఫెడరేషన్ ఆఫ్ గురుకుల రెసిడెన్షియల్ టీచర్ ఎంప్లాయిస్ ఆర్గనైజేషన్ హర్షవర్ధన్, ఎస్సీ, ఎస్టీ,మైనారిటీ అసోసియేషన్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ నూకరాజు, ఏపీ ఆర్ ఈఎస్ఐ నాన్ టీచింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ హరి కృష్ణ ,గురునాధం, కో చైర్మన్ నాగభూషణం, కడప జిల్లా నుండి ట్రెజరర్ నాగభూషణం ,అశోక్ మరియు రాష్ట్ర నలుమూలల నుండి రెగ్యులర్, కాంట్రాక్టు, అప్కాస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ధనుర్మాస పూజా కార్యక్రమాలు

రేపల్లె (జనం రిపోర్టర్ ):రేపల్లె ఉప్పూడి రోడ్ లో వేంచేసియున్న శ్రీ లక్ష్మీ గోదా సమేత శ్రీవేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం లో ధనుర్మాసం సందర్భముగా ది.16-12-2024 సోమవారం నుంచి నెల రోజుల పూజ ప్రారంభమగును.అని అర్చక స్వాములు చక్రి తెలియ జేశారుఆదివారం అర్చకులు మాట్లాడుతూది.16-12-2024 సోమవారం ఉదయం గం.6.30 లకు ధనసంక్రమణం అయ్యిన పిదప, గం. 7.00 ల కు పుణ్యాహవచనము, 7.30 ల కు సహస్రనామార్చన, 8.00 ల కు తిరుప్పావై పారాయణం, 8.30 లకు నీరాజనం, మంత్రపుష్పం, తీర్థ ప్రసాద గోష్ఠి నిర్వహించబడును భక్తులుబస్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొని తీర్థ ప్రసాదాలను స్వీకరించాలని తెలియ జేశారు

## డి ఎ ఫర్నిచర్ వరల్డ్ షో రూమ్ ను ప్రారంభించిన వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి (జనం రిపోర్టర్ ):వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని ఎన్నెపల్లిలో నూతనంగా ఏర్పాటు చేసిన డి ఎ ఫర్నిచర్ వరల్డ్ షో రూమ్ ను మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు, ప్రొప్రైటర్ సాయిరెడ్డి గారికి శు




భాకాంక్షలు తెలిపారు. ఈ కంపెనీకి సంబంధించిన బ్రాంచ్ లు తెలంగాణ వ్యాప్తంగా 8 ఉండగా, వికారాబాద్ లో నేడు ప్రారంభించుకున్నది 9వ ఫర్నిచర్ షోరూమ్ అని నిర్వాహకులు వెల్లడించారు. ఇంట్లోకి కావలసిన అన్ని రకాల ఫర్నిచర్స్ అందుబాటులో ఉన్నాయని, ఇది వికారాబాద్ పట్టణంలోనే అతిపెద్ద ఫర్నిచర్ షోరూమ్ అని తెలిపారు.ఈ కార్యక్రమంలో వికారాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్ కుమార్, డిసిసిబి డైరెక్టర్ కిషన్ నాయక్, కిసాన్ సేల్ అధ్యక్షుడు రత్నారెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ ముత్యంరెడ్డి, కౌన్సిలర్ అనంతరెడ్డి, నాయకులు వెంకట్ రెడ్డి, లక్ష్మణ్, దీపు, సర్పరాజ్, ముంతాజ్, ముస్తఫా, శేషగిరి, అన్వర్, టిప్పు, రాఘవేందర్, షోరూమ్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పొట్టి శ్రీరాములు వర్ధంతి



ఎటపాక(జనం రిపోర్టర్ ):అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ రోజు పోట్టి శ్రీరాములు వర్ధంతి కార్యక్రమం చరిత్ర విభాగంలో తెలుగు అధ్యాపకరాలు కె.శ్రీదేవి అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాలప్రిన్సిపాల్ డాక్టర్ కె.రత్న మాణిక్యం విచ్చేశారు.ప్రిన్సిపాల్ విద్యార్థినీ,విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పోట్టి శ్రీరాములు వంటి మహనీయుని




ప్రాణ త్యాగం వల్ల ఆంధ్ర రాష్ట్రం భాషా ప్రయుక్త రాష్ట్రంగా అవతరించిందని ఆ మహనీయుడు త్యాగం మరువలేనిదని శ్లాఘించారు, ఆంధ్రరాష్ట్రం,ఆంధ్రప్రదేశ్, మధ్య గల వ్యత్యాసం ను చక్కగా వివరించారు, తెలుగు అధ్యాపకరాలు కె.శ్రీదేవి మాట్లాడుతూ పోట్టి శ్రీరాములు ఆంధ్ర రాష్ట్ర ఉద్యమానికి చేసిన సేవలు చిరస్మరణీయం అని తెలిపారు.వైస్ ప్రిన్సిపాల్ ముల్లి.శేఖర్ మాట్లాడుతూ సమాజంలో ఇటువంటి మహనీయులు కిర్తీ ప్రశంసానీయ మైనదని, తెలియ పరిచారు.చరిత్ర అధ్యాపకుడు బి.శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆంధ్రుల ఆత్మగౌరవ పరిరక్షణకు కృషిచేసిన మహనీయుడనీ తెలిపారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ,ఆర్.సి.హెస్.నాగేశ్వరావు, జి.హరతి,కె.లక్ష్మి,కె. శకుంతల, జి.సాయికుమార్,యన్.రమేష్,అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆంధ్ర సాఫ్ట్ టెన్నిస్ కోచ్, మేనేజర్ గా గణేష్ బాబు



నందలూరు, (జనం రిపోర్టర్ ):జాతీయస్థాయి సాఫ్ట్ టెన్నిస్ క్రీడా కోచ్, మేనేజర్ గా టంగుటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ పోలంకి గణేష్ బాబు ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి కమిషనర్ స్కూల్ ఎడ్యుకేషన్ వారు నియమించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆదివారం శ్రీనివాసులు మాట్లాడుతూ మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని భోపాల్ (దేవాస్) నందు ఈ నెల 18 నుంచి 26వ తేదీ వరకు జాతీయస్థాయిలో అండర్ 14, అండర్ 17, అండర్ 19 విభాగంలో సాఫ్ట్ టెన్నిస్ క్రీడ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ పోటీలకు పోలంకి గణేష్ బాబును కోచ్,మేనేజర్ గా ఎంపిక చేయడం విశేషమని అన్నారు. ఈ నేపథ్యంలో పాఠశాలలోని ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.

## నూతనంగా నిర్మించిన అంకాలమ్మ గుడి పూజలో పాల్గొన్న



నార్పల,(జనం రిపోర్టర్ ):రాష్ట్ర టిడిపి అధికార ప్రతినిధి అలం నరసానాయుడు, సర్పంచ్ అలం శిరీష, ఉప సర్పంచ్ ఆలం వెంకట నరసానాయుడు..నార్పల మండలం బొందలవాడ గ్రామంలో నూతనంగా నిర్మించిన అంకాలమ్మ దేవాలయంలో పూజలో రాష్ట్ర టిడిపి అధికార ప్రతినిధి అలం నరసానాయుడు, సర్పంచ్ అలం శిరీష, ఉపసర్పంచ్ అలం వెంకట నరసానాయుడు పాల్గొన్నారు. అంకాలమ్మ గుడి దాత అలం భగత్ దంపతులు నూతనంగా అంకాలమ్మ దేవాలయం నిర్మించారు. గత మూడు రోజుల నుంచి అంకాలమ్మ దేవాలయం ప్రారంభోత్సవం సందర్భంగా గుడి ప్రాంగణంలో హెూమాలు పూజలు చేశారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని అంకాలమ్మ గారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలన్నారు. ఈరోజు వేద పండితులు శాస్త్రోక్తంగా విగ్ర ప్రతిష్ట చేశారు. దాత ఆలం కృష్ణమ నాయుడు దంపతులచే ధ్వజస్తంభం ప్రతిష్టింప చేశారు. తర్వాత అన్న వితరణ కార్యక్రమం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

## సాగునీటి సంఘం ఎన్నికల ఏకగ్రీవంపై హర్షం వ్యక్తం చేసిన ఆలం నరసానాయుడు







నార్పల(జనం రిపోర్టర్ ):శింగనమల నియోజకవర్గ పరిధిలో నిన్నటి రోజు జరిగిన సాగునీటి వినియోగదారుల సంఘాల ఎన్నికల్లో గెలిచిన వారు జిల్లా పార్టీ అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్ , ని,టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి,ద్విసభ్య కమిటీ సభ్యులు ఆలం నరసానాయుడు గారిని ద్విసభ్య కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి గారిని,జిల్లా నాయకులు ఆలం వెంకట నరసానాయుడు ,ని కలిశారు.ఈ సందర్భంగా గెలుపొందినవారికి శు భాకాంక్షలు తెలియజేశారు. సాగునీటి సంఘం ఎన్నికలు ఏకగ్రీవంపై హర్షంరైతులకు ఉపయోగపడే విధంగా మీ పని తీరు ఉండాలని దిశా నిర్దేశ్యంసాగునీటి వినియోగదారుల సంఘాల నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, టీసీ మెంబర్లకు వారు శుభాకాంక్షలు తెలియజేశారు.శనివారం ఎన్నికలు జరిగిన నేపథ్యంలో వారు మాట్లాడుతూ తాజాగా ఎన్నికైన అధ్యక్షులు, ఉపాధ్యక్షులు,టీసీ మెంబర్లు తమకు వచ్చినవి పదవులుగా భావించవద్దని.అవి బాధ్యతలన్నది మర్చిపోవద్దన్నారు. ప్రతి చెరువుకు వర్షాధార నీటితో పాటు,సాగునీటి కాలువల ద్వారా ఎంతవరకు నీళ్లు వస్తాయి అన్న విషయాలు తెలుసుకోవడంతోపాటు ఇంకా ఏమైనా చేయాలా అన్నది ఎప్పటికప్పుడు అధికారులతో సమన్వయం చేసుకొని మా దృష్టికి తీసుకురావాలన్నారు. ఆయకట్టు రైతులు ఏఏ పంటలు వేసుకుంటున్నారు.వారి ఇబ్బందులు ఏంటన్నది కూడా తెలుసుకోవాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు గారు సూచించిన విధంగా మనం పని చేయాల్సిన అవసరం ఉందన్నారు.శింగనమల నియోజకవర్గంలోని ఆరు మండలాల చెరువులకు సాగు నీరు అందించాలన్న లక్ష్యంతో పని చేస్తున్నామని వివరించారు. చెరువులకు మరియు ద్వారా నీరు వచ్చిన తర్వాత అవి వృథా కాకుండా సద్వినియోగం చేసుకోవాల్సిన బాధ్యత చెర్మన్ మరియు సభ్యుల మీద ఉంటుంది అని తెలియజేసారు.

## మంత్రి అమిత్ షా పర్యటనలో అపశృతి

- జవాన్‌కు తీవ్రగాయాలు



రాయ్ పూర్ (ఛత్తీస్‌గడ్) : కేంద్ర హెూం మంత్రి అమిత్ షా ఆదివారం ఛత్తీస్‌గఢ్ పర్యటన వేళ అపశృతి ఏర్పడింది. షా పర్యటన సందర్భంగా ఛత్తీస్‌గఢ్ కాంకేర్‌లో భద్రతా సిబ్బంది ముందస్తు తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో మావోయిస్టులు అమర్చిన ఐఈడీని భద్రతా సిబ్బంది గుర్తించారు. ఐఈడీని నిర్వీర్యం చేసే సమయంలో అది ఒక్కసారిగా పేలడంతో భద్రతా సిబ్బందిలో ఒక జవానుకు తీవ్రగాయాలయ్యాయి. దీంతో అతడిని వెంటనే ఆస్పత్రికి తరలించారు. తర్వాత భద్రతా సిబ్బంది ఆ ప్రాంతంలో ముమ్మరంగా సోదాలు చేపట్టారు. పేలుడు పదార్థాలతో తిరుగుతున్న తొమ్మిదిమంది మావోయిస్టులను గుర్తించి వారిని వెంటనే అరెస్టు చేశారు. అమిత్ షా పర్యటన నేపథ్యంలో ఈ ఘటన చోటుచేసుకోవడంతో కాంకేర్‌లో అధికారులు హై అలర్ట్ ప్రకటించారు. ఈ ప్రాంతంలో భద్రతా దళాలను భారీగా మోహరించినట్లు కాంకేర్ జిల్లా ఎస్పీ తెలిపారు. ఛత్తీస్‌గఢ్‌లో రెండు రోజుల పర్యటన కోసం కేంద్ర హెూం మంత్రి అమిత్ షా ఆదివారం రాయ్ పూర్ కు చేరుకున్నారు. రాయ్ పూర్, బస్తర్ జిల్లాల్లో జరిగే పలు కార్యక్రమాలకు షా హాజరుకానున్నారు.

## సంకల్ప సిద్ధి కోసం ప్రాణత్యాగం చేసిన ఏకైక వ్యక్తి పొట్టి శ్రీరాములు




విజయవాడ : సంకల్ప సిద్ధి కోసం ప్రాణత్యాగం చేసిన ఏకైక వ్యక్తి పొట్టి శ్రీరాములు అని, ప్రజలకు మంచి చేసే వ్యక్తులను, చెడు చేసే నాయకులను ఎప్పుడూ గుర్తించుకోవాలని ఏపీ సీఎం చంద్రబాబు రాష్ట్ర ప్రజలను కోరారు. గత వైసీపీ పాలనలో రాష్ట్రం తిరోగమనంలో పయనించిందని ఆరోపించారు. నేడు అమరజీవి పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ దినం సందర్భంగా తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొని మాట్లాడారు. పొట్టి శ్రీరాములు అమరజీవిగా ఖ్యాతి పొందారని, సంకల్ప సిద్ధి కోసం ప్రాణత్యాగం చేసిన ఏకైక వ్యక్తి పొట్టి శ్రీరాములు అని కొనియాడారు. ఆయన ఆత్మార్పణం భాషా ప్రయుక్త రాష్ట్రాల ఆవిర్భావానికి దోహదం చేసిందన్నారు. ఆయన ప్రాణ త్యాగం తర్వాత తెలుగు రాష్ట్రం ఏర్పడిందన్నారు. స్ఫూర్తినిచ్చిన నాయకులను గుర్తుపెట్టుకుంటూనే 2014-19లో టీడీపీ అందించిన పాలనను గుర్తించుకోవాలని సూచించారు. 2019-24వరకు ఉన్న వైసీపీ అన్ని రంగాలను నిర్వీర్యం చేయడంతో పాటు టీడీపీ చేపట్టిన అభివృద్ధిని ప్రభుత్వం పక్కనపెట్టిందని విమర్శించారు. అమరావతిని, పోలవరాన్ని వైసీపీ నాశనం చేసిందని పేర్కొన్నారు. 2019లో వైఎస్ జగన్ ప్రజల నెత్తిన చెయ్యిపెట్టి, ఆస్తులే రాయించుకునే పరిస్థితి తీసుకొచ్చారని ఆరోపించారు. గత ఐదేళ్లు రాష్ట్ర ప్రజలు స్వేచ్ఛను కోల్పోయారని వెల్లడించారు. హెల్తీ, వెల్తీ, హ్యాపీ సమాజమే తమ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. కేంద్రంలో ఏపీ పరపతి పెరిగింది కాబట్టి అప్పుడప్పుడు ఆర్థికంగా సహాయం చేస్తూ ఆక్సిజన్ అందిస్తున్నారని వివరించారు. ఆ సహాయం కూడా లేకపోతే అనేక ఇబ్బందులు వచ్చేవని అన్నారు. ఇంకా పేదవానికి ఏవిధంగా న్యాయం చేయాలనే ఆలోచన ప్రభుత్వానికి ఉందని అన్నారు. త్యాగాలు చేసిన నాయకులను చూసినప్పుడు ఇబ్బందులు అధిగమించడం కష్టం కాదని అన్నారు. దేశాన్ని ఐకమత్యంగా ఉంచడం కోసం పోరాడిన ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్, సంకల్ప సిద్ధి కోసం ప్రాణత్యాగం చేసిన ఏకైక వ్యక్తి పొట్టి శ్రీరాములు అని కొనియాడారు. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు పాల్గొన్నారు.

## అమరజీవి పొట్టి శ్రీరాములుకు ఏపీ గవర్నర్ నివాళి



అమరావతి : ఆదివారం అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ ఆయనకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా అబ్దుల్ నజీర్ మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడని, ఆయన ఆమరణ నిరాహార దీక్షతో అమరుడయ్యారని, దీని వల్ల ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు దారితీసిందని అన్నారు. అమరజీవికి నివాళులర్పించిన వారిలో రాజ్‌భవన్ అధికారులు, సిబ్బంది ఉన్నారు. పొట్టి శ్రీరాములు వర్ధంతిని ఆత్మార్పణ దినోత్సవంగా ప్రభుత్వం ప్రకటించడంతో పలుచోట్ల వివిధ సంఘాల నాయకులు, అధికారులు, రాజకీయ పార్టీలు పొట్టి శ్రీరాములుకు నివాళులర్పించారు.

## తెలంగాణలో గ్రూప్-2 పరీక్షలు ప్రారంభం



హైదరాబాద్: తెలంగాణలో గ్రూప్ 2 పరీక్షలు ప్రారంభమయ్యాయి. 783 గ్రూప్-2 సర్వీసుల పోస్టుల భర్తీకి టీజీపీఎస్సీ (టిజిపిఎస్సి) 2022 డిసెంబరు 29న ప్రకటన జారీ చేశారు. ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకున్న 5,51,943 మంది అభ్యర్థులు ఈ పరీక్షలు రాయనున్నారు. ఆది, సోమవారాల్లో జరిగే ఈ పరీక్షల కోసం రాష్ట్రవ్యాప్తంగా 1,368 కేంద్రాలను సిద్ధం చేశారు. ఒక్కోపేపర్‌కు 150 మార్కుల చొప్పున మొత్తం నాలుగు పేపర్లకు పరీక్ష జరుగుతోంది. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు, మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పరీక్షలు ఉంటాయి. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించారు. బేగంపేట్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన గ్రూప్ 2 పరీక్ష కేంద్రాన్ని టీజీపీఎస్సీ చైర్మన్ బుర్రా వెంకటేశం పరిశీలించారు. ఈ నేపథ్యంలో అభ్యర్థులకు టీజీపీఎస్సీ ఛైర్మన్ మాట్లాడుతూ.. గ్రూప్-2 అభ్యర్థులు ప్రశాంతంగా పరీక్షకు హాజరు కావాలని కోరారు. ఎలాంటి ఆందోళన చెంద వద్దు అని సూచించారు. చాలా ఏళ్ల తరువాత గ్రూప్ 2 పరీక్ష నిర్వహిస్తున్నామన్నారు. అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా ఏర్పాట్లు చేసామన్నారు. అభ్యర్థులు ప్రశాంతంగా పరీక్షకు హాజరు కావాలన్నారు. ఎలాంటి ఆందోళన చెందవద్దని, ఫలితాలు త్వరలోనే ఇస్తామన్నారు. 4 సార్లు వాయిదా పడ్డ తరువాత ఈ సారి పరీక్షలు జరుగుతున్నాయన్నారు.

## ఢిల్లీలో కనిష్ట ఉష్ణోగ్రత 4.9లీ సెల్సియస్

'తక్కువ'గా గాలి నాణ్యత



ఢిల్లీ: ఢిల్లీలో ఆదివారం కనిష్ట ఉష్ణోగ్రత సీజన్ సగటు కంటే మూడు పాయింట్లు తక్కువగా 4.9 లీ సెల్సియస్‌కు చేరిందని వాతావరణ కార్యాలయం తెలిపింది. భారత వాతావరణ శాఖ ప్రకారం గరిష్ట ఉష్ణోగ్రత 23 డిగ్రీల సెల్సియస్‌గా నమోదయ్యే అవకాశం ఉంది. గురువారం ఢిల్లీలో ఈ శీతాకాలపు అత్యల్ప ఉష్ణోగ్రత నమోదైంది. ఆరోజు కనిష్ట ఉష్ణోగ్రత 4.5 లీ సెల్సియస్‌కు పడిపోయింది. అదే సమయంలో, జాతీయ రాజధాని యొక్క ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ (ఎక్యూఐ) ఉదయం 9 గంటలకు 257 రీడింగ్‌తో 'పూర్' విభాగంలో కొనసాగింది. ఆనంద్ విహార్, అలీపూర్, బవానా మరియు బురారీ క్రాసింగ్‌లలో ఎక్యూఐ వరుసగా 292, 256, 298 మరియు 288 వద్ద నమోదైంది. ద్వారకా సెక్టార్ 8లో ఎక్యూఐ 258, నెహ్రూ నగర్‌లో 299, రోహిణి 288, ముండ్కా 317 వద్ద నమోదైంది.

# 'జమిలి'కి ఎన్నో చిక్కులు, సవాళ్లు



జమిలి ఎన్నికలకు సంబంధించిన రెండు బిల్లులకు కేంద్ర కేబినెట్ గురువారం ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే. ప్రస్తుతానికి లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీలకు ఏకకాలంలో ఎన్నికలను నిర్వహించే బిల్లులనే ప్రభుత్వం తీసుకొస్తున్నట్టు సమాచారం. స్థానిక సంస్థల ఎన్నికలపై తరువాత నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. రామ్‌నాథ్ కోవింద్ కమిటీ సిఫార్సుల ప్రకారం లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలతో పాటు స్థానిక సంస్థల ఎన్నికలనూ నిర్వహించాల్సి ఉంది. అయితే స్థానిక సంస్థల ఎన్నికల విషయం ప్రస్తుతానికి పక్కనపెట్టి లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలపై తీసుకొచ్చిన బిల్లులకు కేబినెట్ ఆమోదం తెలిపింది. దీనికి 50 శాతం రాష్ట్రాల ఆమోదం తెలపవలసిన అవసరం లేదని చెబుతున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలను కూడా ఒకేసారి నిర్వహించాలంటే రాజ్యాంగ సవరణతోపాటు 50 శాతం రాష్ట్రాలు ఆమోదించవలసి వస్తుంది. ఈ జమిలి ఎన్నికలకు దేశంలో 32 పార్టీలు అనుకూలంగా ఉన్నాయి. 15 పార్టీలు వ్యతిరేకిస్తున్నాయి. దీని వల్ల స్థానిక, ప్రాంతీయ అంశాలు పక్కకు పోయి జాతీయ అంశాలదే పైచేయి అవుతుందని ప్రాంతీయ పార్టీలు ఆందోళన చెందుతున్నాయి. ఈ నేపథ్యంలో జమిలి ఎన్నికల సాధ్యాసాధ్యాలపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. వన్ నేషన్, వన్ ఎలక్షన్ ప్రక్రియ ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని ఎవరెంత మొత్తుకున్నా ప్రధాని మోడీ పట్టించుకోలేదు. జమిలి ఎన్నికల ఆలోచన వెనుక ఆంతర్యం ఏమిటి? అని ప్రశ్నించుకుంటే 2015నాటి ఓ సర్వే ప్రకారం ఏకకాలంలో లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలు జరిగితే 77 శాతం ఓటర్లు రెండింటా ఒకే పార్టీకి ఓటు వేస్తారని తేలింది. దీన్ని దృష్టిలో ఉంచుకునే బిజెపి నేతలు జమిలి ఎన్నికలను తెరపైకి తీసుకువస్తున్నారని ఒక అంచనా. దేశమంతటా డబుల్ ఇంజన్ సర్కారుకై తహతహలాడుతున్న బిజెపి ఓటర్ల తాలూకు ఈ ఏకకాలపు ఎన్నికల మనస్తత్వం కలిసొస్తుందని బిజెపి ఆశపడుతోంది. నిజానికి ఏకకాలంలో ఎన్నికలు అనేవి మన దేశానికి కొత్తేమీ కావు. 195152లో మొదటి జనరల్ ఎలక్షన్ల నుంచి లోక్‌సభ , రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు ఒకేసారి జరుగుతుండేవి. అయితే కాలవ్యవధి పూర్తికాకుండానే రాష్ట్ర అసెంబ్లీలు రద్దవడం ఎప్పుడైతే మొదలైందో, అప్పుడు 1967 తర్వాత నుంచి ఎన్నికల కథ మారిపోయింది. 2020 నవంబర్ 26 న జరిగిన అఖిల భారత సభాధ్యక్షుల సమావేశంలోనూ ప్రధాని మోడీ జమిలి ఎన్నికల అమలు తప్పనిసరి అని స్పష్టం చేశారు. లోక్‌సభకు, విధాన సభకు, స్థానిక సంస్థలకు ఒకేసారి ఎన్నికలు జరిగితే ప్రభుత్వానికి ఆర్థిక భారం చాలా వరకు తగ్గుతుందని, ఎన్నికల ఆంక్షలు పదేపదే అడ్డుతగలకుండా అభివృద్ధి పథకాలను సజావుగా అమలు చేయడానికి వీలవుతుందని అభిప్రాయం వెలిబుచ్చారు. ఎన్నికల నియమావళి అమలుతో ప్రభుత్వ పథకాలు నిలిచిపోతాయన్నది వాస్తవమే అయినా ఈ సమస్యను పరిష్కరించడానికి జమిలి ఎన్నికలే శరణ్యం అనుకోవడం సమంజసం కాదని రాజ్యాంగ నిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితుల బట్టి శాసనసభల్లో అధికార పక్షాలు అధికారంలో ఉండే అవకాశాలు తక్కువగా ఉంటున్నాయి. శాసనసభ్యుల ఫిరాయింపుల వల్ల అవి మెజారిటీ కోల్పోయి, కూలిపోయే అవకాశాలే ఎక్కువగా తటస్థపడుతున్నాయి. ఏ ఒక్కపార్టీ తగిన మెజారిటీతో ప్రభుత్వాన్ని నెలకొల్పే అవకాశం లేనప్పుడు కొద్ది కాలం రాష్ట్రపతి పాలన విధించినా, ఆ తర్వాత ఎన్నికలు నిర్వహించడం తప్పనిసరి అవుతుంది. అంతేకాదు ఒక్కో రాష్ట్ర అసెంబ్లీ పదవీకాలం ఒక్కోసారి ముగింపుకి చేరుకుంటుంది. అలాంటప్పుడు లోక్‌సభ ఎన్నికలు జరిగేవరకు ఆ రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించి కొనసాగించడం ప్రజాస్వామిక ప్రక్రియకు తీవ్ర విఘాతం కలుగుతుందని రాజ్యాంగ నిపుణులు చెబుతున్నారు. అయితే ఈమేరకు రాజ్యాంగ సవరణలు చేయడానికి మోడీ ప్రభుత్వం సిద్ధమవుతోంది. ప్రస్తుత రాజ్యాంగ నిబంధనల ప్రకారం రాజ్యాంగం 83వ ఆర్టికల్ రాజ్యసభ పూర్తిగా రద్దు కావడమనేది లేకుండా చూస్తుంది. రాజ్యాంగ 85 వ అధికరణ పార్లమెంటను సమావేశ పర్చడం, సమావేశాలను ముగించడానికి సంబంధించినది. ఏడాదిలో కనీసం రెండు సార్లయినా పార్లమెంట్‌ను సమావేశపర్చాలని ఈ అధికరణ చెబుతోంది. అంటే ప్రతి రెండు సమావేశాల మధ్య వ్యవధి ఆరు మాసాలకు మించరాదు. ఆర్టికల్ 172 ఎమర్జెన్సీ పొడిగింపునకు సంబంధించింది. ఆర్టికల్ 175 రాష్ట్ర శాసన సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగించడం, వాటికి సందేశాలను పంపించడాన్ని నిర్దేశిస్తుంది. 356 అధికరణ రాష్ట్రాల్లో కల్లోల పరిస్థితులు ఏర్పడినప్పుడు వాటిని నివారించడంలో ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమైనప్పుడు కేంద్రం జోక్యం చేసుకుని అక్కడి పరిస్థితులను చక్కదిద్దడానికి వీలు కల్పిస్తుంది. ఇప్పుడు ఈ అన్ని అధికరణాలను తగు రీతిలో సవరిస్తే కానీ జమిలి ఎన్నికలు అమలు చేయడం సాధ్యం కాదు. ప్రపంచంలో జమిలి ఎన్నికల సంప్రదాయం బెల్జియం, స్వీడన్, దక్షిణాఫ్రికాలో ఉంది. ఇదిలా ఉండగా లోక్‌సభ ఎన్నికల నిర్వహణకు కేంద్రానికి రూ. 4 వేల కోట్లు వరకు ఖర్చవుతుందని గణాంకాలు చెబుతున్నాయి. ఇక అసెంబ్లీ ఎన్నికల ఖర్చు వేరుగా ఉంటోంది. ప్రభుత్వ అధికారిక వ్యయం కాకుండా వివిధ పార్టీలు, అభ్యర్థులు చేసే ఖర్చు అనేక రెట్లు ఉంటుందని ఇప్పుడు జమిలి ఎన్నికలు అమలులోకి వస్తే అంత చాలా వరకు తగ్గుతుందని బిజెపి, దాని మిత్రపక్షాలు చెబుతున్నాయి. అంతేకాకుండా పరిపాలన కుంటుపడకుండా నివారించవచ్చని భరోసా ఇస్తున్నాయి.. ఏదేమైనా ఈ జమిలి ఎన్నికల నిర్వహణ ఎన్నో చిక్కులు, సవాళ్లతో ముడిపడి ఉందన్నది వాస్తవం.

# ప్రమాదాల అదుపునకు సాంకేతికత



దేశ వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలు విపరీతంగా పెరిగిపోతుండటంపై కేంద్ర రోడ్లు, రవాణా మంత్రి నితిన్ గడ్కరీ ఇటీవల లోక్‌సభలో తీవ్ర ఆందోళన వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. తాను విదేశాలకు వెళ్లినప్పుడు ఆయా సమావేశాల్లో రోడ్డు ప్రమాదాల అంశం చర్చకు వస్తే తలదించుకోవలసి వస్తోందని ఆయన నిర్మొహమాటంగా వెల్లడించడం విశేషం. ఈ ప్రమాదాలను నివారించాలంటే ప్రజల ప్రవర్తనలో మార్పు రావాలని కూడా ఆయన సూచించారు. ఏడాదిలో సగటున 1.78 లక్షల మంది రోడ్డుప్రమాదాల బారిన పడుతున్నారని, అలాగే రోడ్డు ప్రమాదాల వల్ల అత్యధికంగా ఉత్తరప్రదేశ్‌లో ఏటా 28 వేల మంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆందోళన వెలిబుచ్చారు. ఈ నేపథ్యంలో రోడ్డు ప్రమాదాలకు దారి తీసే కారణాలను, ప్రాంతాలను, ఇతర పరిస్థితులను సరిగ్గా అధ్యయనం చేయడానికి, ప్రమాదాలను అదుపు చేయడానికి వీలుగా మినిస్ట్రీ ఆఫ్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ అండ్ హైవేస్ (ఎంఒఆర్‌టిహెచ్) 2021లో సాంకేతిక వ్యవస్థను రూపొందించింది. ఇది ఇంటిగ్రేటెడ్ రోడ్ యాక్సిడెంట్ డేటా బేస్ (ఐఆర్‌ఎడి) అనే సెంట్రల్ డిజిటల్ వ్యవస్థ. దీనిని నేషనల్ ఇన్ఫర్మేటిక్ సెంటర్ నిర్వహిస్తుంది. ఈ ఐఆర్‌ఎడి డేటా ప్రకారం గత నాలుగేళ్లలో దేశం మొత్తం మీద దక్షిణాది రాష్ట్రాల్లో అత్యంత ఘోరమైన రోడ్డు ప్రమాదాలు భారీ సంఖ్యలో జరిగాయని వెల్లడైంది. 2021 నుంచి 2024 డిసెంబర్ 9 వరకు 14.1 లక్షల రోడ్డు ప్రమాదాలు జరిగాయి. దక్షిణాదిలో ఈ ప్రమాదాల్లో అగ్రస్థానంలో ఉన్న ఐదు రాష్ట్రాల్లో ముందున్న తమిళనాడులో 1.9 లక్షలు, కర్ణాటకలో 1.4 లక్షలు, కేరళలో 1.3 లక్షల ప్రమాదాలు గత నాలుగేళ్లలో జరిగాయి. ఐఆర్‌ఎడి అమలులోకి వచ్చిన నాటి నుంచి 1393 రోజులు దాటిపోగా, ఆ సమయంలో ప్రతిరోజూ సరాసరిన 102 రోడ్డు ప్రమాదాలు జరిగినట్టు రికార్డు కావడం శోచనీయం. ఈ లెక్కన గత నాలుగేళ్లలో మొత్తం 14.1 లక్షల రోడ్డు ప్రమాదాలు జరగ్గా దాదాపు 17.7 లక్షల మంది బాధితులయ్యారని తెలిసింది. వీరిలో 23% మంది ప్రాణాలు కోల్పోగా, 25 శాతం మంది తీవ్రగాయాల పాలయ్యారు. 8.6 లక్షల మంది మైనర్లు కూడా ఈ ప్రమాదాలకు కారకులయ్యారు. 201516 నుంచి 201920 మధ్యకాలంలో రోడ్డు ప్రమాదాల వల్ల సంభవించే మరణాలు జాతీయ స్థాయిలో సరాసరి సంఖ్య కన్నా దక్షిణాది రాష్ట్రాలలోనే ఎక్కువగా ఉన్నట్టు దేశంలోని రోడ్డు భద్రతకు సంబంధించిన 2023 నివేదిక వెల్లడించింది. దేశం మొత్తం మీద దక్షిణాది రాష్ట్రాల్లోనే రోడ్డు ప్రమాదాలు భారీ సంఖ్యలో జరగడానికి కారణాలేమిటో అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందని ఐఐటి మద్రాస్‌కు చెందిన డిపార్టుమెంట్ ఆఫ్ ఇంజినీరింగ్ డిజైన్ ప్రొఫెసర్ బాలసుబ్రమణియన్ సూచించారు. టు వీలర్ వాహనాలను తరచుగా వినియోగించడం, బాధితులకు జీవిత బీమా వర్తింపు తదితర అంశాలు ఈ సందర్భంగా పరిశీలించవలసిన అవసరం ఉందన్నారు. అత్యధిక సంఖ్యలో రోడ్డు ప్రమాదాల నమోదులో టాప్ మూడు రాష్ట్రాల్లో తమిళనాడులో 1.9 లక్షలు, మహారాష్ట్రలో 1.8 లక్షలు, ఉత్తరప్రదేశ్‌లో 1.5 లక్షలు నమోదయ్యాయి. రోజువారీ అత్యధిక సంఖ్యలో నమోదవుతున్న ప్రమాదాలు సగటున తమిళనాడులో 141, మధ్యప్రదేశ్‌లో 131, కేరళలో 122 ప్రమాదాలు నమోదవుతున్నాయి. రోడ్డు భద్రత యాజమాన్య వ్యవస్థలో సాంకేతికత కీలకమైన పాత్ర వహిస్తుందని మినిస్ట్రీ ఆఫ్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ అండ్ హైవేస్ (ఎంఒఆర్‌టిహెచ్) భాగస్వామ్య సంస్థ జార్జి ఇన్‌స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ హెల్త్ సూచించింది. అంతేకాకుండా రోడ్డు భద్రత మరింత పెంచడానికి ఐఆర్‌ఎడి వంటి డిజిటల్ వ్యవస్థలను విస్తరించాల్సిన అవసరం ఉందని సూచించింది. రోడ్డు ప్రమాదాల వివరాల సేకరణ, నిర్వహణలో ఐఆర్‌ఎడి/ఇడిఎఆర్ వంటి డిజిటల్ వ్యవస్థలను సరిగ్గా వినియోగించకపోవడంతో సమగ్రంగా ట్రాఫిక్ నిర్వహించడం కానీ, ప్రమాదాలను అదుపు చేయడం కానీ జరగడం లేదని నివేదిక పేర్కొంది. వాహనాలు ఢీకొనడం వంటి ప్రమాదాల్లో 90 శాతం మానవ ప్రమేయం వల్లనే జరుగుతున్నాయని 2022 లోని రోడ్డు భద్రత నివేదిక వెల్లడించడం ఈ సందర్భంగా గమనించవలసి ఉంది. ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘన వల్లనే ప్రధాన కారణంగా 90 శాతం డేటా వెల్లడించడం విశేషం. ఇదిలా ఉండగా 2024లో డ్రంక్ డ్రైవింగ్ వల్ల సంభవించిన రోడ్డు ప్రమాదాల కన్నా కొబ్బరి బొండాలు రోడ్లపై చెల్లాచెదురుగా పడివేయడం వల్ల జరిగే ప్రమాదాలు 2.28 రెట్లు ఎక్కువగా ఉంటున్నాయని అకో అనే సంస్థ తన అధ్యయనంలో వెల్లడించింది. వీధి కుక్కలు వెంటాడడం వల్ల 62 శాతం, ఆవులు వల్ల 29 శాతం ప్రమాదాలకు దారి తీస్తున్నాయని వివరించింది. దేశం మొత్తం మీద రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువ శాతం మెట్రో నగరాలైన ఢిల్లీ ఎన్‌సిఆర్, హైదరాబాద్ నగరాల్లో 78% వరకు ఉండగా, పుణెలో 15.9 శాతం, బెంగళూరులో 14.2% ఉంటున్నాయని పేర్కొంది. నగరాల్లో రోడ్ల నిర్వహణ సరిగ్గా లేక, గతుకులు, గుంతలు ప్రమాదాలకు దారి తీస్తున్నాయని వివరించింది. రోడ్లపై గతుకుల, గుంతల వల్లనే బెంగళూరులో 44.8 శాతం, ఢిల్లీలో 13.3 శాతం, ముంబైలో 12.3 శాతం ప్రమాదాలు ఏర్పడుతున్నాయని విశ్లేషించింది. ప్రకృతి వైపరీత్యాల వల్ల కూడా వాహనాలు దెబ్బతిని ప్రమాదాలకు దారి తీస్తున్నాయని నివేదిక పేర్కొంది. తుపాన్ వల్ల వరదల ముంచెత్తి వాహనాలు దెబ్బతినడం చెన్నైలో 22 శాతం వరకు ప్రమాదాలకు దారి తీసింది. ఇలాంటి పరిస్థితుల్లో వాహనాలకు బీమా వర్తింప చేయడం తప్పనిసరి అని నిపుణులు సూచిస్తున్నారు.

# పిల్లల జీవన ప్రమాణాలు పెరిగాయా




అభివృద్ధి చెందుతున్న దేశాలలో పిల్లలు, వారి తల్లుల జీవనప్రమాణాలు మెరుగుపరచడానికి కృషి చేయడమే లక్ష్యంగా 1946 డిసెంబరు 11న యునిసెఫ్ ఏర్పాటైంది. ప్రధాన కార్యాలయం న్యూయార్క్ నగరంలో ఉంది. మొదట దీనిని ఐక్యరాజ్య సమితి అంతర్జాతీయ పిల్లల అత్యవసర నిధి (యునిసెఫ్) అని పిలిచారు. ప్రస్తుతం దీని పేరులో 'అంతర్జాతీయ', 'అత్యవసర' అనే పేర్లను తొలగించి ఐక్య రాజ్య సమితి బాలల నిధిగా వ్యవహరిస్తున్నారు. రెండవ ప్రపంచ యుద్ధానంతరం 1946 నుండి 1950 వరకు, 'అత్యవసర అవసరాల విధానం' అంటే పిల్లల ఆహారం, దుస్తులు, ఆరోగ్య అవసరాలను, ముఖ్యంగా ఐరోపాలో యునిసెఫ్ పన్నెండు దేశాలలో ఐదు మిలియన్ల పిల్లలకు వివిధ రకాల దుస్తులను పంపిణీ చేసింది. క్షయవ్యాధికి వ్యతిరేకంగా ఎనిమిది మిలియన్లకు టీకాలు వేసింది. పాల ప్రాసెసింగ్, పంపిణీ సౌకర్యాలను పునర్నిర్మించింది. ఐరోపాలో మిలియన్ల మంది పిల్లలకు రోజువారీ అనుబంధ భోజనాన్ని అందించింది. 1951-1960 మధ్య కాలంలో యునిసెఫ్ అత్యవసర అవసరాలను తీర్చడం కొనసాగించింది. పిల్లల ఆరోగ్యాన్ని కాపాడటానికి, యునిసెఫ్ క్షయ, కుష్టు వ్యాధి, మలేరియాకు వ్యతిరేకంగా ప్రచారం నిర్వహించింది. పర్యావరణ పారిశుద్ధ్యం కోసం నిబంధనలు రూపొందించింది. తల్లి, పిల్లల ఆరోగ్య సంరక్షణ విద్యను ప్రోత్సహించింది. పిల్లలకు పోషక ప్రమాణాలను పెంచడానికి, యునిసెఫ్ దేశాలకు తక్కువ -ధర, అధిక ప్రోటీన్ కలిగిన ఆహార పదార్థాలను ఉత్పత్తి చేయడానికి, అలాగే పంపిణీ చేయడానికి సహాయ పడింది. పిల్లల సాంఘిక సంక్షేమం కోసం, యునిసెఫ్ పిల్లల పెంపకం, గృహ మెరుగుదలపై తల్లులకు అనధికారిక శిక్షణ, డే కేర్, పొరుగు కేంద్రాలు, కుటుంబ సలహా, యువజన క్లబ్‌ల ద్వారా పిల్లలకు సహాయక సేవలను ఏర్పాటు చేసింది. 1961-1970 కాలంలో యునిసెఫ్ పిల్లలకు దేశాభివృద్ధికి సహాయం చేసే భావనను పెంపొందించే కార్యక్రమాలకు అనుసరించింది. జాతీయ విధానం, పిల్లలకు సహాయపడే కార్యక్రమాల మధ్య పరస్పర సంబంధాన్ని గుర్తించి, దేశం విధానమని పిలువబడే ఈ విధానం, యునిసెఫ్ పిల్లల అవసరాలను తీర్చడంలో ప్రతి దేశం తాను ఏర్పాటు చేసిన ప్రాధాన్యతలను తగిన మార్గాల్లో అమలు చేయడానికి అనుమతించింది. పర్యవసానంగా పిల్లల మేధో, మానసిక, వృత్తిపరమైన అవసరాలతో పాటు వారి శారీరక అవసరాలను తీర్చడం యునిసెఫ్ ఉపాధ్యాయ విద్య, పాఠ్యాంశాల సంస్కరణలకు సహాయం అందించింది. పూర్వవృత్తి శిక్షణ కోసం నిధులు కేటాయించింది. సాంకేతికం విద్యను, సమాచారాన్ని ప్రోత్సహించింది. అంతర్జాతీయ, బహుళజాతి, ఆదాయ వనరుల సమకూర్పుకు ప్రభుత్వేతర ఏజెన్సీల నుండి మద్దతును పొందాలని యునిసెఫ్ భావించి, తదనుగుణ చర్యలు చేపట్టింది. గ్రామీణ ఆరోగ్య కేంద్రాలు, ప్రసూతి వార్డు లు, ఉపాధ్యాయ శిక్షణా పాఠశాలలు, ప్రాథమిక, మాధ్యమిక పాఠశాలలు, ఉచిత వృత్తి శిక్షణా పాఠశాలలు, ఉచిత వృత్తి బోధకులకు శిక్షణ ఇవ్వడానికి పాఠశాలలు, ఆహార సిబ్బందికి శిక్షణ ఇవ్వడానికి పాఠశాలలుబీ పోషకాహార కేంద్రాలు, కమ్యూనిటీ గార్డెన్స్, డే కేర్ సెంటర్లు, బిలియన్లలో దుస్తు పంపిణీ, అనుబంధ భోజనం, వరదలు, భూకంపాలు, ఇతర ప్రకృతి వైపరీత్యాలకు గురైన లక్షలాది మందికి అత్యవసర సహాయం అందించింది. 5 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న 307 మిలియన్ల మంది పిల్లలు పోషకాహార లోపాన్ని నివారించడానికి,17 మిలియన్ల మంది పాఠశాల నుండి బయట పిల్లలుబీ నైపుణ్యాల అభివృద్ధితో 4 మిలియన్ల పిల్లలు, యువకులు లాభోక్తులైనారు. సురక్షితమైన తాగునీరు 18.3 మిలియన్ల ప్రజలుబీ ప్రాథమిక పారిశుధ్య సేవలతో 15.5 మిలియన్లు, 96 దేశాలలో 281 అత్యవసర పరిస్థితుల్లో మానవతా సహాయం పొందారని స్పష్టం చేసింది.

జనం
రిపోర్టర్ తెలుగు దినపత్రిక





# స్పోర్ట్స్ న్యూస్

## అశ్విన్.. అవసరమెంత?

రవిచంద్రన్ అశ్విన్.. భారత్ తరపున టెస్టుల్లో 536 వికెట్లు తీయడంతో పాటు ఎన్నో విజయాల్లో పాలు పంచుకున్న అనుభవం అతడిది.

పేలవ ఫామ్‌తో ఇబ్బంది

రవిచంద్రన్ అశ్విన్.. భారత్ తరపున టెస్టుల్లో 536 వికెట్లు తీయడంతో పాటు ఎన్నో విజయాల్లో పాలు పంచుకున్న అనుభవం అతడిది. ఆఫ్ స్పిన్నర్‌గానే కాకుండా టెయిలెండర్‌లో బ్యాటింగ్‌కు దిగి విలువైన పరుగులతో ఆకట్టుకున్న నేపథ్యం. కానీ ప్రస్తుతం ఆస్ట్రేలియాతో జరుగుతున్న బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో మాత్రం అతడు జట్టు ప్రణాళికల్లో ఉండడం లేదు. ఎందుకంటే ఇటీవలి ఫామ్‌తో పాటు అక్కడి పరిస్థితులు, జట్టు వ్యూహాల కారణంగా టీమ్ మేనేజ్‌మెంట్ 38 ఏళ్ల అశ్విన్‌కన్నా వాషింగ్టన్ సుందర్ వైపు మొగ్గు చూపుతోంది. మరోవైపు పాత రికార్డులను కాకుండా కోచ్ గంభీర్ తమ ఆటగాళ్ల ప్రస్తుత ఫామ్‌ను మాత్రమే పరిగణనలోకి తీసుకుంటున్నాడు. అందుకే న్యూజిలాండ్‌తో సిరీస్‌లో విశేషంగా రాణించిన సుందర్‌ను వెంటనే ఆసీస్‌తో తొలి టెస్టుకు ఎంపిక చేశారు. ఈనెల 6 నుంచి అడిలైడ్‌లో జరిగే గులాబీ టెస్టుకు కూడా ఇదే బౌలింగ్ కూర్పుతో వెళ్లే అవకాశం ఉంది. ఆస్ట్రేలియాలో అశ్విన్ ఉత్తమ బౌలింగ్ (4/55) ప్రదర్శన 2021 అడిలైడ్ టెస్టులోనే వచ్చింది. 'సెనా' జట్లుగా పేర్కొనే దక్షిణాఫ్రికా, ఇంగ్లండ్, న్యూజిలాండ్, ఆస్ట్రేలియాలపైనా అతడికిదే బెస్ట్ కావడం గమనార్హం. ఇక తాజా సిరీసకు ముందు కివీసతో జరిగిన మూడు టెస్టుల సిరీసలో అశ్విన్ తీసింది తొమ్మిది వికెట్లే. ఇందులో రెండు టెస్టులు పూర్తిగా స్పిన్‌కు అనుకూలించినా ప్రభావం చూపలేకపోయాడు. అదీగాకుండా.. ఇప్పటివరకు 'సెనా' జట్లపై ఒక్కసారి కూడా ఐదు వికెట్లు తీయలేకపోవడం మైనస్‌గా మారింది. మొత్తంగా 43 మ్యాచ్‌ల్లో 71 వికెట్లు తీశాడు. అందుకే అతడికి మిగతా నాలుగు టెస్టుల్లో చాన్స్ లభించడం కష్టమే. అటు జడేజా మాత్రం ఒకసారి ఐదు వికెట్ల ఫీట్ సాధించగలిగాడు. అలాగే ఈ జట్లపై ఐదు హాఫ్ సెంచరీలు, ఓ సెంచరీ కారణంగా ఇప్పటివరకు టీమిండియా అశ్విన్‌కన్నా జడేజా వైపు మొగ్గుచూపింది. అయితే గత పదేళ్ల కాలంలో 'సెనా' జట్లపై ఒక్కసారి మాత్రమే వీరి నుంచి ఇన్నింగ్స్‌లో ఐదు వికెట్ల ఫీట్ నమోదు కావడం ఆందోళనపరిచే విషయం. బ్యాటింగ్ విషయానికి వస్తే ఈ ఇద్దరికన్నా సుందర్ టెక్నికల్‌గానూ అదరగొడుతున్నాడు. కివీసపైనే కాకుండా పెర్త్ టెస్టులో, వామప్ మ్యాచ్‌లోనూ మెరుగ్గా ఆడాడు. అదీగాకుండా అశ్విన్, పాతికేళ్ల సుందర్ మధ్య వయస్సు అంతరం కూడా ప్రభావం చూపుతోంది. ఇలాంటి పరిస్థితిల్లో అశ్విన్, జడేజాలకు తుది జట్టులో చోటెక్కడ? అనే ప్రశ్నలు ఉదయిస్తున్నాయి. ఒకవేళ సుందర్‌కు గాయమైనా వికెట్ స్పందనను బట్టి నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది. ఇద్దరు స్పిన్నర్లు అవసరమనుకున్నా సుందర్‌కు జతగా జడేజాతో వెళ్తారనడంలో సందేహం లేదు.

## దూబె-సూర్య సిక్సుల మోత..

## బౌలర్లకు నరకం చూపించారు




: టీమిండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ తన బ్యాట్ పవర్ ఏంటో మరోమారు చూపించాడు. అతడికి పించ్ హిట్టర్ శివమ్ దూబె కూడా తోడవడంతో బౌలర్లకు పట్టపగలే చుక్కలు కనిపించాయి. టీమిండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ తన బ్యాట్ పవర్ ఏంటో మరోమారు చూపించాడు. అతడికి పించ్ హిట్టర్ శివమ్ దూబె కూడా తోడవడంతో బౌలర్లకు పట్టపగలే చుక్కలు కనిపించాయి. ఇద్దరూ సిక్సులు కొట్టడంలో పోటీపడటంతో పరుగుల వానలో ప్రత్యర్థి జట్టు తడిసి ముద్దయింది. సయ్యద్ ముస్తాక్ అలీ టోర్నమెంట్‌లో ఈ అద్భుతం చోటుచేసుకుంది. ముంబై జట్టు తరఫున బరిలోకి దిగిన సూర్య-దూబె ఆకాశమే హద్దుగా చెలరేగారు. సర్వీసెస్ బౌలర్లను ఉతికి ఆరేశారు.

### సిక్సుల హెూరు

సూర్యకుమార్ బౌండరీల మీద ఫోకస్ చేస్తే దూబె సిక్సులు కొట్టడమే పనిగా బ్యాటింగ్ చేశాడు. అయితే స్కై కూడా తగ్గలేదు. తన స్టైల్‌లో పలు భారీ షాట్లు బాదాడు. మొత్తంగా ఇద్దరూ కలసి 11 సిక్సులు కొట్టారు. సూర్య 46 బంతుల్లో 7 బౌండరీలు, 4 సిక్సుల సాయంతో 70 పరుగులు చేశాడు. దూబె 37 బంతుల్లో 2 ఫోర్లు, 7 సిక్సుల సాయంతో 71 పరుగులు చేశాడు. ఇద్దరూ నాటౌట్‌గా నిలిచారు. ఒకరితో ఒకరు పోటీపడి సిక్సులు కొట్టారు. దీంతో అపోజిషన్ టీమ్ బౌలర్లు గుడ్లు తేలేశారు. వీళ్లిద్దరి ధాటికి తొలుత బ్యాటింగ్‌కు దిగిన ముంబై 20 ఓవర్లలో 192 పరుగుల భారీ స్కోరు నమోదు చేసింది.

### బౌలింగ్ భేష్

ఛేజింగ్‌కు దిగిన సర్వీసెస్ టీమ్ 19.3 ఓవర్లలో 153 పరుగులు మాత్రమే చేయగలిగింది. స్టార్ ఆల్‌రౌండర్ శామాత్రమే చేయగలిగింది. స్టార్ ఆల్‌రౌండర్ శార్దూల్ ఠాకూర్ 4 ర్దూల్ ఠాకూర్ 4 వికెట్లతో ప్రత్యర్థి నడ్డి విరిచాడు. అతడికి తోడుగా షమ్స్ ములానీ కూడా 3 వికెట్లతో రాణించాడు. ఇక, ముంబై బ్యాటింగ్‌లో సూర్య-దూబె పార్ట్‌నర్‌షిప్ హైలైట్‌గా నిలిచింది. ఆ జట్టు సారథి అజింక్యా రహానె (20) మంచి స్టార్ట్ లభించినా దాన్ని సద్వినియోగం చేసుకోలేదు. ఇటీవల నిర్వహించిన ఐపీఎల్ 2025 మెగా ఆక్షన్‌లో అన్‌సోల్డ్‌గా మిగిలిన టాలెంటెడ్ బ్యాటర్ పృథ్వీ షా (0) గోల్డెన్ డకౌట్ అయ్యాడు. తర్వాతి మ్యాచుల్లో అయినా ఈ ఓపెనర్ రాణిస్తాడేమో చూడాలి.



## ఆ 'బంతి' రక్తసిక్తం..

## ఫుట్ బాల్ లోనే మరణాలు అధికం ఎందుకు?





ప్రపంచంలో అత్యంత ఫాలోయింగ్ ఉన్న స్పోర్ట్స్ ఏదంటే భారతీయులు బహుశా క్రికెట్ పేరే చెబుతారేమో? కానీ, ఆ స్థానం ఫుట్ బాల్ ది. ఒలింపిక్స్ జరుగుతుంటే ఉద్రిక్తతలు కనిపించవు.. క్రికెట్ అంటే జెంటిల్ మెన్ గేమ్.. మ్యాచ్ ల సందర్భంగా అంతగా వాడివేడి ఉండదు.. కానీ, ఫుట్ బాల్ అంటే అలా కాదు.. లాటిన్ అమెరికా, యూరప్ ఖండాలు ఊగిపోతాయి.. ప్రాణాలు తీసేంత ఉన్మాదం.. ప్రాణాలు పెట్టేంత అభిమానం.. / సెల్ఫ్ గోల్ కొట్టాడని కాల్చేశారు.. లాటిన్ అమెరికాను ఫుట్ బాల్ మెట్టినిల్లుగా చెప్పొచ్చు.. ఇక్కడ డ్రగ్స్, ఫుట్ బాల్ అత్యంత పాపులర్ అంటారు. కొలంబియా, బ్రెజిల్, అర్జెంటీనా, చిలీ, పెరూ, ఉరుగ్వే దేశాల జట్లు ప్రపంచ ఫుట్ బాల్ లో లాటిన్ అమెరికా నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నాయి. ఇక 1994 ప్రపంచ కప్ లో కొలంబియా ఆటగాడు ఆండ్రెస్ ఎస్కోబార్ సెల్ఫ్ గోల్ కొట్టడంతో ఆ జట్టు ముందు రౌండ్ కు వెళ్లలేకపోయింది. దీంతో ఎస్కోబార్ ను తర్వాత గుర్తుతెలియని వ్యక్తులు కాల్చివేశారు. దీనివెనుక ఉన్నది డ్రగ్ మాఫియానే అని చెబుతారు.

మెస్సీని 'బంధించారు'

కొన్ని నెలల కిందట కోపా అమెరికా కప్ లో అర్జెంటీనా కెప్టెన్, ప్రపంచ చాంపియన్ లయోనల్ మెస్సీని అభిమానులు దాదాపు బంధించినంత పనైంది. బ్రెజిల్ తో మ్యాచ్ అనుకుంట.. తీవ్ర ఉత్కంఠతో జరగడంతో మెస్సీ గది నుంచి బయటకు రాలేకపోయాడు.

ఉద్రిక్తతలు.. ఉద్వేగాలు

ఫుట్ బాల్ మ్యాచ్ అంటే తీవ్ర ఉద్రిక్తతలు, ఉద్వేగాలు. మ్యాచ్ గెలిచినా ఓడినా అంతే. ఇక అభిమానుల సందడి చెప్పక్కర్లేదు. తమ దేశ, క్లబ్ జట్లను విపరీతంగా ఆరాధించేవారు ఏ చిన్న పొరపాటు జరిగినా అంతే తీవ్రంగా స్పందిస్తుంటారు. ఇలానే తాజాగా గినీ దేశంలో ఘర్షణలు చెలరేగి వందమందిపైగా ప్రాణాలు కోల్పోయారు. చరిత్రలో చూస్తే ఇలాంటి సంఘటనలు ఎన్నో..?

గోల్స్ తక్కువ.. గోల ఎక్కువ..

ఫుట్ బాల్ ప్రపంచ చాంపియన్ అర్జెంటీనాను అనామక జట్టు అయినా ఓడించగలదుప్రపంచ చాంపియన్ అర్జెంటీనాను అనామక జట్టు అయినా ఓడించగల. ఆటగాళ్ల సామర్థ్యం, పోటీ అంతగా ఉంటుంది. చాలా మ్యాచ్ లలో గోల్స్ కూడా నమోదు కాకుండా డ్రా అవుతాయి. ఒకవేళ చేసిన గోల్స్ కూడా తక్కువే ఉంటాయి. ఇక హూలిగన్లు అని వీరాభిమానులు ఉంటారు. వీరిని ఫుట్ బాల్ పోకిరీలుగా చెప్పొచ్చు. తమ జట్టు గెలిచిందంటే సరే.. ఓడితే మాత్రం వీరి ఆగడాలు చెప్పలేం.

## మొత్తానికి బుమ్రాకు భయపడ్డ మైకేల్ వాన్!

## బ్యాటింగ్ ఆర్డరులో మార్పులు చేసుకోక తప్పదా?



పెర్త్ టెస్టులో జస్ప్రీత్ బుమ్రా అద్భుత ప్రదర్శనతో భారత్ విజయం సాధించి, సిరీస్‌లో 1-0 ఆధిక్యం సంపాదించింది. ప్రపంచంలోని అత్యుత్తమ పేసర్లలో ఒకరైన బుమ్రా, తన వేగం, లైన్, లెంగ్త్‌తో ఆస్ట్రేలియా బ్యాటర్లను ముప్పతిప్పలు పెట్టాడు. ఈ సందర్భంలో ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ మైకేల్ వాన్, బుమ్రాను ఎదుర్కోవడానికి ఒక సరళమైన మార్పు అవసరం అని పేర్కొంటూ, ఆస్ట్రేలియా తప్పిదాల నుంచి ఇంగ్లండ్ నేర్చుకోవాలని సూచించారు. 2025లో ఇంగ్లండ్ భారత్‌లో సుదీర్ఘ పర్యటన చేపట్టనుంది, ఇందులో 5 టెస్టులు, 5 టీ20లు, 3 వన్డేలు ఉంటాయి. ఈ సిరీస్‌లో బుమ్రా కీలక పాత్ర పోషిస్తాడని ఊహిస్తూ, వాన్ ఇంగ్లండ్ బ్యాటింగ్ ఆర్డర్‌లో ఎడమచేతి వాటం బ్యాటర్లను సమర్థవంతంగా వినియోగించాలని పిలుపునిచ్చాడు. ఆస్ట్రేలియాతో జరిగిన ఒక టెస్ట్ మ్యాచ్‌లో కుడిచేతి వాటం బ్యాటర్లపై బుమ్రా చూపిన ప్రభావాన్ని గుర్తు చేస్తూ, లెఫ్ట్ హ్యాండర్లు ఎక్కువగా ఉండడం అవసరం అని తెలిపారు. వాన్ తన కాలమ్‌లో పేర్కొన్నట్లుగా, బుమ్రా తన వేగంతో కుడిచేతి బ్యాటర్లకు ఎక్కువ ప్రమాదకరంగా మారాడు.ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్, న్యూజిలాండ్‌తో జరిగిన తొలి టెస్ట్‌లో తమ విజయంలో కీలకపాత్ర పోషించినప్పటికీ, భారత్ పర్యటన సమయంలో అతనికి ముందుభాగంలో మరింత ప్రాధాన్యత కల్పించాలని వాన్ అభిప్రాయపడ్డారు. ఈ వ్యాఖ్యలు బుమ్రా ప్రభావాన్ని స్పష్టంగా చూపించగా, జట్టు సమతౌల్యాన్ని సాధించడానికి, బుమ్రా దాడిని తిప్పికొట్టడానికి అందరూ అందుబాటులో ఉన్న వ్యూహాలను పరిశీలిస్తున్నారు.

# శ్రీలీల: చీరలో అప్సరస మెరుపులు



'పుష్ప 2' కిస్సిక్ సాంగ్ తో శ్రీలీల ఊహించని సర్ ప్రైజ్ ఇచ్చిన విషయం తెలిసిందే. సౌత్ ఇండియాలో క్రేజియస్ట్ హీరోయిన్ గా ఉన్న ఈ అమ్మడు ప్రస్తుతం డాన్సింగ్ క్వీన్ అనే ఇమేజ్ తో దూసుకుపోతోంది. కమర్షియల్ హీరోయిన్ గా ఓ వైపు స్టార్ హీరోలతో జతకడుతూ మరో వైపు పాన్ ఇండియా స్టార్స్ తో కూడా ఆడిపాడే అవకాశాలు అందుకునే దిశగా అడుగులు వేస్తోంది. / 'పెళ్లి సందడ' సినిమాతో టాలీవుడ్ లోకి అడుగుపెట్టిన ఆ బ్యూటీ 'ధమాకా'లో రవితేజకి జోడీగా నటించి సూపర్ హిట్ అందుకుంది. ఈ ఏడాది ఆరంభంలో వచ్చిన 'గుంటూరు కారం'లో సూపర్ స్టార్ మహేష్ బాబుతో ఆడిపాడింది. ఈ సినిమాలోని కుర్చీ మడతపెట్టి సాంగ్ తో డాన్సింగ్ క్వీన్ అనే ఇమేజ్ తెచ్చేసుకుంది. ఇదిలా ఉంటే డిసెంబర్ 5న రిలీజ్ కాబోతున్న మోస్ట్ హ్యాపెనింగ్ మూవీ 'పుష్ప 2'లోని కిస్సిక్ సాంగ్ తో ఈ బ్యూటీకి విపరీతమైన క్రేజ్ వచ్చేసింది. ఈ సాంగ్ లో అల్లు అర్జున్ తో కలిసి అదిరిపోయే డాన్స్ మూమెంట్స్ చేసినట్లు తెలుస్తోంది. శ్రీలీల డాన్స్ పెర్ఫార్మెన్స్ ని తెరపై చూడటానికి ఆమె ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ మూవీ హిట్ అయితే కచ్చితంగా శ్రీలీల క్రేజ్ పెరిగిపోవడం గ్యారెంటీ అనుకుంటున్నారు. ఈ నెలలో శ్రీలీల హీరోయిన్ గా నటించిన 'రాబిన్ హుడ్' మూవీ కూడా రిలీజ్ కి సిద్ధం అవుతోంది. నితిన్ హీరోగా వెంకి కుడుముల దర్శకత్వంలో కమర్షియల్ ఎంటర్టైనర్ గా ఈ సినిమా తెరకెక్కింది. ఇదిలా ఉంటే శ్రీలీల ఈ మధ్య ఇన్ స్టాగ్రామ్ లో యాక్టివ్ గా ఉంటుంది. రెగ్యులర్ గా గ్లామర్ ఫోటోలని షేర్ చేస్తోంది. తాజాగా ఇన్ స్టాలో ఆమె వైట్రలో ఉ కలర్ చీన్న స్టైలిష్ గ్లామర్ పిక్స్ పోస్ట్ చేసింది. ఈ ఫోటోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. ఈ తెల్లచీరలో శ్రీలీల దివి నుంచి దిగివచ్చిన అప్సరసల ఉందనే కామెంట్స్ వస్తున్నాయి. ఆమె అందానికి ఎవరైనా ఫిదా అయిపోవాల్సిందే అని ప్రశంసిస్తున్నారు.





# మెహ్రీన్ అందాల మాయాజాలం



నాని హీరోగా నటించిన కృష్ణ గాడి వీర ప్రేమ గాథ సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ మెహ్రీన్. ఈ అమ్మడిని కెరీర్ ఆరంభంలో జూనియర్ మిల్కీ బ్యూటీ అంటూ పిలిచే వారు. మిల్కీ బ్యూటీ తమన్నా మాదిరిగా స్కిన్ టోన్ అదిరి పోయిందని, మెహ్రీన్ కి సైతం మంచి ఫ్యూచర్ ఉందని కెరీర్ ఆరంభంలో చాలా మంది చాలా రకాలుగా అభిప్రాయం వ్యక్తం చేశారు. కానీ ఈ అమ్మడికి టాలీవుడ్‌లో ఆశించిన స్థాయిలో భారీ విజయాలు సొంతం కాలేదు. చేసిన కొన్ని సినిమాల్లో ఎక్కువ శాతం ఫ్లాప్‌లు ఉన్నాయి. ఎఫ్ 2 వంటి సినిమాల్లో మంచి పాత్రలు దక్కించుకున్నా ఆ తర్వాత ఎక్కువ ఆఫర్లు దక్కించుకోవడంలో మెహ్రీన్ ఫెయిల్ అయ్యింది. కెరీర్‌లో కొన్ని తప్పుడు నిర్ణయాల వల్ల ఆఫర్లు తగ్గాయి అంటూ ఆ మధ్య ఒక ఇంటర్వ్యూలో ఈ అమ్మడు చెప్పుకొచ్చింది. ఆ నిర్ణయాలు ఏంటి అనే విషయం పక్కన పెడితే సోషల్ మీడియాలో ఈమె ఇంకా అందమైన ఫోటోలను షేర్ చేస్తూనే ఉంది. తన అభిమానులతో పాటు నెటిజన్స్ ని మాయ చేస్తూ అందంతో మత్తు చల్లినట్లుగా కవ్విస్తోంది. ఈ స్థాయి అందాల ఆరబోత కేవలం మెహ్రీన్‌కే సాధ్యం అన్నట్లుగా నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. మహానుభావుడు, రాజా ది గ్రేట్, ఎఫ్ 2 సినిమాలతో సక్సెస్‌లు దక్కించున్న మెహ్రీన్ ఎఫ్ 3 తర్వాత పెద్దగా కనిపించడం లేదు. హీరోయిన్ సినిమాల్లో ఎక్కువగా కనిపించకున్నా సోషల్ మీడియాలో మాత్రం మెహ్రీన్ రెగ్యులర్‌గా కనిపిస్తూనే ఉంది. ఆకట్టుకునే అందం తో పాటు మంచి ఫిజిక్ ఈ అమ్మడి సొంతం అనే విషయం ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. సోషల్ మీడియాలో ఈ అమ్మడు చేసే అందాల ఆరబోత ఫోటోల కారణంగా రెగ్యులర్‌గా వార్తల్లో ఉంటుంది. కనుక ముందు ముందు ఈమె మరిన్ని సినిమాల్లో నటించే అవకాశాలు ఉన్నాయి అంటూ ఇండస్ట్రీ వర్గాల వారితో పాటు ప్రేక్షకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. మెహ్రీన్ అందానికి మరో అయిదు ఆరు ఏళ్లు పెద్ద సినిమాల్లో నటించే అవకాశాలు ఉన్నాయి. మెహ్రీన్ ఒక సాధారణ సిక్కు ఫ్యామిలీలో జన్మించింది. చిన్న మాల్లో నటించే అవకాశాలు ఉన్నాయి. హీవయసులోనే కెనడాలోని టొరంటోలో మిస్ పర్సత్ నాలిటీ సౌఆసియా కెనడా 2013 కిరీటాన్ని సొంతం చేసుకుంది. సుదీర్ఘ కాలం పాటు మోడలింగ్‌లో రాణించిన మెహ్రీన్ కి సినిమాల్లో ఆఫర్లు వచ్చినా మోడలింగ్ కంటిన్యూ చేసింది. ఆ మోడలింగ్ అనుభవంతో ఎన్నో కమర్షియల్ యాడ్స్ లో ఇప్పటికీ నటిస్తూనే ఉంది. ముందు ముందు టాలీవుడ్‌తో పాటు బాలీవుడ్‌లోనూ బిజీ హీరోయిన్‌గా మారాలని ఆశ పడుతున్నట్లుగా ఆమె సన్నిహితులు చెబుతున్నారు. మరి మళ్లీ మెహ్రీన్‌కి ఆఫర్లు దక్కేనా చూడాలి.



# ముద్దుగుమ్మ అందాల బంతి ఆట

ఇండస్ట్రీలో అసిస్టెంట్ డైరెక్టర్‌గా ఎంట్రీ ఇచ్చిన శర్వరి వాగ్ ఆ తర్వాత నటన వైపు అడుగులు వేసింది. నటిగా తక్కువ సమయంలోనే మంచి ప్రాజెక్ట్‌ల్లో ఛాన్స్‌ను దక్కించుకుంది. 2020లో అమెజాన్ ప్రైమ్ లో వచ్చిన ది ఫర్గాటెన్ ఆర్మీలో ఈ అమ్మడు నటించి మెప్పించింది. ఆ తర్వాత బంటీ ఔర్ బబ్లీ 2 తోనూ వాగ్‌కి మంచి గుర్తింపు దక్కింది. నటిగానే కాకుండా అందాల ఆరబోత విషయంలోనూ వాగ్‌కి మంచి గుర్తింపు దక్కడంతో ఆమెకు మరిన్ని సినిమాల్లో ఛాన్స్‌లు రావడం జరిగింది. ఆమె వెబ్ సిరీస్‌ల్లో నటించడం ద్వారా తన నటన ప్రతిభను కనబర్చే అవకాశాలు చాలానే వచ్చాయి. నటిగా వరుసగా సినిమాలు సిరీస్‌లు చేస్తూనే మరో వైపు సోషల్ మీడియా ద్వారా తన అందమైన ఫోటోలను షేర్ చేయడంతో పాటు అందరి దృష్టిని ఆకర్షిస్తూ ఉంటుంది. సినిమాలతో వినోదాన్ని పంచుతూ ఉండే శర్వరి వాగ్ సోషల్ మీడియా ద్వారా అందాలను చూపించడంతోనూ వినోదాన్ని పంచుతుంది అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తూ ఉంటరాఉ. ప్రస్తుతం ఈ అమ్మడు బాలీవుడ్‌లో రెండు మూడు సినిమాలను చేయడంతో పాటు, వెబ్ సిరీస్‌లోనూ నటిస్తున్నట్లుగా తెలుస్తోంది. ముందు ముందు ఈమె మరిన్ని సినిమాల్లో నటించాలని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. హీరోయిన్ తాజాగా ఈమె బాల్‌తో గేమ్ ఆడుతున్న ఫోటోలను షేర్ చేసింది. విభిన్నంగా ఈమె ఫోటో షూట్స్ ఉంటాయనే టాక్ ఎప్పటి నుంచో ఉంది. మరోసారి ఆ విషయం నిజమే అంటూ ఈ ఫోటోలను చూస్తే అనిపిస్తుంది అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. చాలా క్రియేటివిటీగా తన అందాలను బాల్ తో ఆడుతూ చూపించడంతో శర్వరి వాగ్ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఈ స్థాయి అందాల ఆరబోత కేవలం శర్వరికే సాధ్యం అని, విభిన్నమైన అందాల విందు ఈ అమ్మడి సొంతం అంటూ కామెంట్స్ చేస్తున్నారు. ఆకట్టుకునే అందం ఈ అమ్మడి సొంతం అంటూ మరోసారి ఈ ఫోటోలు చెప్పకనే చెబుతున్నాయి. క్లీవేజ్ షో తో మతి పోగొట్టిన ఈ అమ్మడు గతంలో షేర్ చేసిన అందాల ఫోటో షూట్స్‌తో పోల్చితే ఈ ఫోటోలు మరింత స్పెషల్‌గా ఉన్నాయి అంటూ కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. మొత్తానికి శర్వారి అందాలతోనే పాన్ ఇండియా స్థాయిలో ఫాలోయింగ్‌ను దక్కించుకుంటూ దూసుకు పోతుంది. ఇప్పటికే ఈ అమ్మడికి దాదాపుగా 2.6 మిలియన్‌ల ఫాలోవర్స్ కలిగి ఉన్నారు. ఇలాంటి ఫోటోలను షేర్ చేస్తే వచ్చే ఏడాది ఈ టైమ్ వరకు భారీ ఎత్తున ఫాలోయింగ్ దక్కించుకునే అవకాశాలు ఉన్నాయని నెటిజన్స్ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.





# జ్యోతి పూర్వాజ్ న్యూ కిల్లర్ లుక్

ద

జ్యోతి పూర్వాజ్ తన తాజా ఫోటోలతో అభిమానులను మరోసారి ఆకట్టుకున్నారు. ఆమె పోస్ట్ చేసిన ఈ ఫోటోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. నలుపు రంగు సన్నని డ్రెస్‌లో, గ్లామర్ షో చేస్తున్న ఆమె తన అందంతో చూసే వారిని కట్టిపడేస్తున్నారు. ఫోటోలలో ఆమె చూపుల్లో తేలిపోతున్న ధైర్యం, ఆత్మవిశ్వాసం నెటిజన్లను ఆకర్షిస్తోంది. అలాగే కిల్లర్ అంటూ క్యాప్షన్ కూడా ఇచ్చింది. / జ్యోతి పూర్వాజ్ కెరీర్ విషయానికి వస్తే, తెలుగు టీవీ ప్రేక్షకులకు ఆమె పెద్దగా పరిచయం అక్కర్లేదు. గుప్పెడంత మనసు వంటి సీరియల్స్ ద్వారా ప్రేక్షకులను మెప్పించారు. ఆ తర్వాత వెబ్ సిరీస్‌లు, సినిమాలతో బిజీ అయ్యారు. ఇటీవల ఆమె తన భర్త పూర్వాజ్ దర్శకత్వంలో మరో సినిమాలో నటిస్తున్నారు. ఈ చిత్రంతో మరోసారి ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఇప్పుడున్న సోషల్ మీడియాలో తన అందంతో, ఫొటోలతో సందడి చేస్తూ అభిమానుల మధ్య యాక్టివ్‌గా ఉండడం ఆమె ప్రత్యేకత. ఇటీవల గోల్డెన్ టచ్‌తో, మోడ్రన్ లుక్‌లో ఫోటోలు షేర్ చేయగా అందరికీ బాగా నచ్చాయి. ఈ ఫోటోలు చూసిన అభిమానులు ఆమె అందానికి కామెంట్స్ చేయకుండా ఉండలేకపోతున్నారు. జ్యోతి పూర్వాజ్ తన కెరీర్‌లో కొత్త మలుపు తీసుకుంటున్నారు. వెబ్ సిరీస్‌లు, చిన్న చిత్రాలతో పాటు, తన భర్త డైరెక్ట్ చేసిన సినిమాలో నటించడం విశేషం. ఆమె గ్లామర్ షో మాత్రమే కాకుండా తన యాక్టింగ్ స్కిల్స్‌తోనూ (%పాజెక%ప్రత్యేకమైన గుర్తింపు సంపాదించుకోవాలని ప్రయత్నిస్తున్నారు. మరి రాబోయే ప్రాజెక్ట్స్‌తో ఆమె కెరీర్ ఏ స్థాయికి వెళ్తుందో చూడాలి. ఇక సోషల్ మీడియాలో అమ్మడు గ్లామర్ తోనే తన ఫ్యాన్ ఫాలోయింగ్ ను పెంచుకుంటోంది.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, Printed at M/S MARPU PUBLICATION,# /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI: APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com